## జగన్ అసలు క్రిస్టియనే కాదు..

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం ప్రెస్ క్లబ్‌లో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలువురు రాజకీయ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారుక్రైస్తవుల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని ఆరోపించారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 09-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:65 | పేజీలు: 4 | వెల: రూ.1/-







## ప్రధాని మోదీ పాలన కౌటిల్యుడి తత్వానికి నిదర్శనం...

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

- ప్రధాని గొప్ప దార్శనికుడని, భారీ పరివర్తనను విశ్వసిస్తారని ప్రశంస
- వేదకాలం నుంచే భారత్‌లో ప్రజాస్వామ్య విలువలున్నాయని ఉద్ఘాటన
- భారత్ ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వాన్ని కోరుకునే దేశమని స్పష్టీకరణ
- కశ్మీర్‌లో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యల నేపథ్యంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే9,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక గొప్ప దార్శనిక నాయకుడని, ఆయన పాలనా విధానం కౌటిల్యుడి తత్వానికి ఆచరణాత్మక రూపమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశంసించారు. కశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన తీవ్ర ప్రతీకార చర్యల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం దేశ రాజధానిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రసంగించారు. "మన ప్రధానమంత్రి కౌటిల్యుడి తత్వాన్ని ఆచరణలో చూపించారు" అని ఆయన అన్నారు. పరిపాలనలోని ప్రతి అంశానికి, రాజనీతి, భద్రత, పాలకుల పాత్ర వంటి విషయాల్లో కౌటిల్యుడి ఆలోచనా విధానం ఒక సమగ్ర గ్రంథం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ దార్శనికతను కొనియాడుతూ, "మన ప్రధాని ఒక గొప్ప దార్శనికుడు. ఆయన భారీ స్థాయిలో, విస్తృతమైన పరివర్తనను విశ్వసిస్తారు. దశాబ్దకాల పాలన తర్వాత, ఫలితాలు మన కళ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. భారతదేశం శాంతి కాముక దేశమని, ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వం, ప్రపంచ సంక్షేమాన్ని ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. మన దేశంపై దాడి చేసిన వారిని మాత్రమే సరిహద్దుల ఆవల లక్ష్యంగా చేసుకున్నామని, హనుమంతుడి సూత్రాలను సాయుధ దళాలు పాటించాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు.



## జమ్మూపై పాక్ డ్రోన్లు, క్షిపణుల దాడి యత్నం

- పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం: భారత రక్షణ శాఖ ప్రకటన
- భారత భద్రతా దళాలు తక్షణమే ప్రతిస్పందించి దాడులను నిర్వీర్యం చేసిన వైనం
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని రక్షణ శాఖ

మే9,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న కీలక సైనిక స్థావరాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసేందుకు యత్నించగా, భారత భద్రతా దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ సంభవించలేదని స్పష్టం చేసింది.

## సరిహద్దుల్లో హై టెన్షన్...




### ఐపీఎల్ మ్యాచ్ మధ్యలోనే నిలిపివేత

భారత్, పాకిస్థాన్ మధ్య దాడులు, ప్రతిదాడుల పర్వం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. ఇవాళ భారత్... పాకిస్థాన్ నగరాలపై నిప్పులు చెరిగిన నేపథ్యంలో, పాకిస్థాన్ జమ్మూ, రాజస్థాన్ ప్రాంతాలపై దాడులకు తెగబడింది. పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. కాగా, సరిహద్దుల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొనడంతో... ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ను మధ్యలోనే నిలిపివేశారు. ఐపీఎల్ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు కావడం ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులకు అద్దం పడుతోందిమ్యాచ్ ను అధికారులు నిలిపివేసే సమయానికి పంజాబ్ కింగ్స్ 10.1 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.

## నూతన పోప్‌గా కార్డినల్ రాబర్ట్ ప్రివోస్ట్...

- అమెరికాకు చెందిన కార్డినల్ రాబర్ట్ ప్రివోస్ట్ నూతన పోప్‌గా ఎన్నిక
- లియో-14 పేరుతో బాధ్యతలు చేపట్టనున్న 267వ పోప్
- చరిత్రలో తొలిసారి అమెరికా వ్యక్తికి పోప్ పీఠం

మే9,(నిజం చెపుతాం) ప్రపంచ క్యాథలిక్ క్రైస్తవుల మత గురువుగా, నూతన పోప్ గా అమెరికాకు చెందిన కార్డినల్ రాబర్ట్ ఫ్రాన్సిస్ ప్రీవోస్ట్ ఎన్నికయ్యారు. ఆయన లియో-14 పేరుతో బాధ్యతలు స్వీకరించనున్నారు. సిస్టీన్ చాపెల్ పైనుంచి తెల్లటి పొగ వెలువడటంతో, కాన్‌క్లేవ్ రెండో రోజే నూతన పోప్ ఎన్నిక పూర్తయినట్లు సంకేతాలు వెలువడ్డాయి. 69 ఏళ్ల



ప్రీవోస్ట్, చరిత్రలో పోప్‌గా ఎన్నికైన తొలి అమెరికన్ కావడం విశేషం. చికాగో, ఇల్లినాయిస్‌కు చెందిన ప్రీవోస్ట్, ప్రపంచవ్యాప్త అనుభవమున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.



## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు సైన్యం గుణపాఠమన్న మంత్రి
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై విజయవంతమైన దాడులు
- మాజీ సైనికుడిగా భారత బలగాలకు ఉత్తమ్ అభినందనలు

హైదరాబాద్,మే9,(నిజం చెపుతాం) పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌కు తగిన రీతిలో బుద్ధి చెప్పాయని ఆయన అన్నారు. మాజీ సైనికుడిగా, భారత సైన్యం ప్రదర్శించిన పరాక్రమానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భారతీయ పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రమూకలు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ దాడులను ప్రపంచ దేశాలు ఖండించగా, పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. దీనికి అనుగుణంగా, భారత త్రివిధ దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట దాడులు నిర్వహించి, విజయవంతంగా లక్ష్యాలను ఛేదించాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా' ఉద్దేశం

- సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో 'హైడ్రా' పోలీస్ స్టేషన్ ప్రారంభం
- ఇతర మెట్రో నగరాల సమస్యలు హైదరాబాద్‌కు రాకుండా చూడటమే లక్ష్యమన్న రేవంత్
- చెరువులు, నాలాల ఆక్రమణల నియంత్రణకు 'హైడ్రా' ఏర్పాటు



హైదరాబాద్,మే9,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరం దేశంలోని ఇతర మహానగరాలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల బారిన పడకుండా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ దిశగా పటిష్ట చర్యలు చేపట్టేందుకే 'హైడ్రా'ను ఏర్పాటు చేశామన్నారు. సికింద్రాబాద్‌లోని బుద్ధభవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బెంగళూరులో తాగునీటి ఎద్దడి, ముంబై, చెన్నై నగరాల్లో వరద బీభత్సం, ఢిల్లీలో వాయు కాలుష్యం వంటి పరిస్థితులు చూస్తున్నామని, అలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూడటానికే ఎన్ని విమర్శలు ఎదురైనా ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. మన పూర్వీకులు అందించిన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. చెరువులు కనుమరుగైతే మానవ మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. 450 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరాన్ని పరిరక్షించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 10వ పేజిలో..

## ఆపరేషన్ కచ్చితత్వం ఊహకందనిది

- ఆపరేషన్ సిందూర్" పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు
- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం, పలువురు ఉగ్రవాదులు హతం
- అమాయకులకు హాని కలగకుండా, తక్కువ నష్టంతో ఆపరేషన్ పూర్తి



న్యూఢిల్లీ,మే9,(నిజం చెపుతాం) భారత రక్షణ దళాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు.'ఆపరేషన్ సిందూర్' గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది" అని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ మరో విజయం...

- జైషే మహమ్మద్ కమాండర్ అబ్దుల్ రవూఫ్ అజార్ హతం
- ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల దాడిలో మృతి
- 1999 ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో రవూఫ్ కీలక సూత్రధారి దాడుల్లో అతను మరణించినట్లు అత్యున్నత నిఘా వర్గాలు ధృవీకరించాయి.



మే9,(నిజం చెపుతాం) భారతదేశ చరిత్రలో అత్యంత దారుణమైన విమాన హైజాక్ ఘటనగా నిలిచిపోయిన ఐసీ-814 కేసులో ప్రధాన సూత్రధారి, జైషే మహమ్మద్ (జెఇఎం) ఉగ్రవాద సంస్థ కమాండర్ అబ్దుల్ రవూఫ్ అజార్ హతమయ్యాడు. 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత సాయుధ బలగాలు అత్యంత చాకచక్యంగా నిర్వహించిన దాడుల్లో అతను మరణించినట్లు అత్యున్నత నిఘా వర్గాలు గురువారం ధృవీకరించాయి.

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది

### ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతం

- ఆపరేషన్ సిందూర్'పై కేంద్రం అఖిల పక్ష సమావేశం
- ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించిన రాజ్‌నాథ్ సింగ్
- దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ఉంటుందన్న రాహుల్ గాంధీ



# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యములో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీలి

డిండి మే 08,నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలో రెడ్ క్రాస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ శాశ్వత సభ్యుడు కోట్ల గౌతమ్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తుందని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థలో చేరి సమాజానికి సేవలు అందించాలని కోరారు. ప్రపంచంలో ఎక్కడ అత్యవసర పరిస్థితులు ఏర్పడిన అక్కడ రెడ్ క్రాస్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆస్పత్రికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# గొంగిడి మహేందర్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ నాయకులు

ఆలేరు మే 8 (నిజం చెపుతాం)డీసీసీబీ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో గురువారం నాడు నియోజకవర్గ కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేశారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ,మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్,సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సిందూర్ పేరుతో భారత సైన్యం చేస్తున్న పోరాటానికి సెల్యూట్

## -బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపురం,మే08,(నిజం చెపుతాం):సింధూర్ పేరుతో భారత సైన్యం చేస్తున్న పోరాటానికి సెల్యూట్,పహల్గాం లో జరిగిన మారణ హోమానికి భారత దేశం ప్రతికరం తీర్చుకుందని భారతదేశ సైనికుల ధైర్య సాహసాలను ఈ సందర్భంగా మెచ్చుకున్నారు నారాయణపురం బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజ్ గౌడ్.ఈ సందర్భంగా గురువారం రోజు మీడియాతో మాట్లాడుతూ భారత దేశ త్రివిధ దళాలు పాకిస్థాన్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో శత్రుసేనలకు చెందిన 9 తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తున్నదని కొనియాడారు.యావత్ భారత ప్రజలు సైన్యానికి అండగా ఉ



న్నామని అన్నారు.భారతదేశం పేరు చెప్తేనే పాకిస్తాన్ వనికేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆయన కొనియాడారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి.

ఆలేరు మే 8 (నిజం చెపుతాం)నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న జరిగే దేశ వ్యాపిత సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బజారు హమాలీ కార్మికుల అడ్డ వద్ద మే 20న జరిగే సమ్మె పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జరిగే సమ్మె లో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు,ట్రాన్స్ పోర్ట్ లాంటి రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల కోసం పోరాడుతుంటే బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ ల వలన భవన నిర్మాణ కార్మికులకు ఉన్న సంక్షేమ బోర్డు కూడా రద్దు అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు.కార్మిక వర్గం



పోరాడి సాధించుకున్న 29 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు.కార్మికుల హక్కుల కోసం మే 20 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు మొరిగాడి రమేష్ ,మండల కన్వీనర్ సంగి రాజు,ఎగ్గిడి అయిలయ్య,చిమ్మి ప్రభాకర్,సుధాకర్,బండి సిద్దులు,రేగు వీరయ్య,కొరుటూరిరాములు,రేగొట్టినాగరాజు,నర్సింహులు,కిష్ట య్య,పర్ష రాములు,నరేష్,సురేశ్,సత్తీష్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం,మే08,(నిజం చెపుతాం):బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని గురువారం హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త,స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.



# భారతదేశ సైనికుల వీరత్వానికి వందనం

నిజం చెబుతా పత్రికా విలేఖరి సింగం కృష్ణ మునుగోడు నియోజకవర్గంసంస్థాన్ నారాయణపురం,మే08,(నిజం చెపుతాం):అర్ధరాత్రి చీకటిని చీల్చుతూ శత్రు గూటిని గుబురుపెట్టిన భారత ఆర్మీ వీరులకు మన హృదయపూర్వక వందనాలు.దేశ సైనికుల ధైర్యం,ప్రణాళికా నైపుణ్యం ప్రపంచానికి మరోసారి గర్వించదగ్గ సందేశాన్ని పంపింది.ఉగ్రవాదం పెనువేసుకున్న గూళ్ళను ధ్వంసం చేయడం ద్వారా మన ఆర్మీ,మన దేశ సౌవరణ్యతను,శాంతిని,ప్రజల భద్రతను పరిరక్షించింది.ఈ పుణ్యాసామర్థ్యం వీర భారత సైనికులకే సాధ్యం.మీరు ఉన్నత శిఖరాలు అధిరోహించినా,చీకటి లోయల్లోకి దిగి పోయినా,దేశం మీ వెంటే ఉంది మీ వీరత్వానికి వందనం.నిజం చెపుతా పత్రికా విలేకరి సింగం కృష్ణ మునుగోడు నియోజకవర్గం.

# చిన్న కొండూరు గ్రామంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు





చౌటుప్పల్,మే8(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా. సుజాత,డా.వాణిశ్రీ లు వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట,అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు,పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి చెట్లను పెంచుట వరి,పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి,మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది.చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే రైతులకు అవసరమైన మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం.శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది.గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగ,జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది.కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.కాబట్టి వారి యొక్క సలహాలను సూచనలను పొందాలన్నారు.హెచ్ఓ కవిత ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించారు.ఎఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సంజీవరెడ్డి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు,బక్క శ్రీనాథ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత చిరందాసు ధనుంజయను సన్మానించిన శ్రీ సీతారామచంద్ర స్వామి

## -దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి

చౌటుప్పల్,మే8 (నిజం చెపుతాం):భారతీయ చలనచిత్ర ప్రముఖ దర్శకుడు కీర్తిశేషులు దాదాసాహెబ్ ఫాల్కె మెమోరియల్ అవార్డు అందుకున్న చౌటుప్పల్ పుర ప్రముఖుడు,నల్గొండ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయను అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,న్యాయవాది బాల్యం వెంకటాచలం,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్త గుర్రం వెంకటేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ధనంజయ మాట్లాడుతూ తెలంగాణ బాపు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వారు జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాలకు మరియు మన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా తెలంగాణ మొదటి నుండి ఉద్యమానికి జీవం పోసిన కొండ లక్ష్మణ్ జీవితానికి సంబంధించిన



డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా యొక్క జన్మ ధన్యమైందని తెలియజేశారు.త్వరలో పోచంపల్లి డిజైన్ల విషయంలో నైపుణ్యతను కలిగి ఆర్థికంగా లేక ఎంతోమంది నేత కార్మికులు మరుగున పడుతున్నారు.దీనిపై డాక్యుమెంటరీ చిత్రానికి ప్రయత్నం చేస్తున్నాం అని తెలియజేశారు.

# చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షులుగా జువ్వి నరసింహ

చౌటుప్పల్,మే8(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి,సరిపెల్లి యాదయ్య,ప్రధాన కార్యదర్శి సంగం నరసింహులు,సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య,దౌడీ యాదగిరి,జువ్వి శివ,చేపూరి వెంకటేశం,బుట్టి రాము,అనిమల్ల యాదయ్య,సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ,ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు,కోశాధికారిగా మందారి మార్కు,మరో 10మంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని



పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న దైద రవీందర్

నకిరేకల్ మే 8( నిజం చెపుతాం ) గురువారం రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించి మరోసారి మానవత్వం చాటుకున్న ఆపదలో ఎవరున్నా నేనున్నా అని ముందుండే -దైద రవీందర్ గురువారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారు %చీఎ%65 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది అదే సమయంలో అటుగా వెళుతున్న దైద రవీందర్ వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదస్థలంలో తీవ్ర గాయాలతో రక్తమోడుతున్న క్షతగాత్రులకు ధైర్యం చెప్పి వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ పిలిపించి ఆసుపత్రికి తరలించే వరకు అక్కడే ఉండి ఆపదలో ఎవరు ఉన్నా నేనున్నా అనే మంచి గుణమున్న , మనసున్న నాయకుడు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే మన దైద రవీందర్



# యు ఎస్ అగ్రి సీడ్స్ వారి రైతు అవగాహనా సదస్సు

డిండి మే 08 నిజంచెపుతాం :డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో యూఎస్ ఆగ్రి సీడ్స్ వారు రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భముగా రైతులను ఉద్దేశించి రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ రెడ్డి మరియు ఏరియా మేనేజర్ వంశీ మాట్లాడుతూ యూఎస్ అగ్రి సీడ్స్ 4823 హైబ్రిడ్ పత్తి తొందరగా కాపుకు వచ్చే రకమని రెండో పంట వేసుకునే రైతులకు అనుకూలమని అన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకొనిరైతులకు అత్యధిక దిగుబడిని అందిస్తుంది అని అన్నారు. కాగా ఇప్పటికే ఎర్రగుంటవల్లిగ్రామంలో కే పెద్దయ్య పొలంలో 14 నుంచి 16 కింటాలు ఒక ఎకరానికి వర్షాధారం కింద పండించారు యూఎస్ ఆగ్రి సీడ్స్ వారి విత్తనాలు వాడండి అధిక దిగుబడులుపొందాలని రైతులను



కోరారు. ఈ రైతు అవగాహన నదస్సు కార్యక్రమానికి చుట్టువక్కలగ్రామాల నుండి రైతులు నుమారు 200 రైతులు పాల్గొన్నారు ఈ సందర్భముగా యూఎన్ ఆగ్రి సీడ్స్ సిబ్బంది ఎన్జీఓ ఎర్ర అశోక చక్రవర్తి వీరు రైతులను ఘనముగా సన్మానించారు.

# "ప్రజలను మోసం చేస్తున్న రాజగోపాల్ రెడ్డి

### - మునుగోడులో విరుచుకుపడిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి"



మునుగోడు మే 08 (నిజం న్యూస్): మునుగోడు క్యాంపు కార్యాలయాన్ని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించాను. ఇప్పుడు ఆ కార్యాలయంపై నా పేరు ఉన్న శిలాఫలకాన్ని తీసేసి, తన పేరుతో కొత్తదాన్ని పెట్టారు. ఇది సార్వత్రిక ప్రమాణాలకు వ్యతిరేకంగా, పూర్తిగా నిరంకుశంగా చేసిన పని, అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో నా హయాంలో వేసిన శిలాఫలకాలను కూడా కూలుస్తున్నారుబీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గుర్తుగా వేసిన శిలాఫలకాలను గ్రామాల్లో తొలగిస్తున్నారు. ఇది రాజకీయ కక్షసాధింపు తప్ప మరేమీ కాదు. ఈ చర్యలు ప్రజలే చూసి తీర్పు చెబుతారు అని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా బుద్ధి మార్చుకోండి మా ప్రభుత్వం వచ్చాక బదులు ఖాయంప్రభుత్వం తీరును చూస్తుంటే ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా ఎలాంటి నిబద్ధతా లేదు. ఇప్పటికైనా వీళ్ల తీరు మార్చుకోకపోతే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల తరపున కచ్చితంగా బదులు ఇస్తాం," అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ లేదు రైతులే బాదితులురైతులు వడ్లు అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాలు సరిగా పనిచేయడం లేదు. ప్రభుత్వం మాత్రం కళ్ళు మూసుకొని కూర్చుంది. రైతులను ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం సిగ్గు చేటు అన్నారు. మునుగోడులో రోడ్డు విస్తరణ పేరుతో ఇరువైపులా ఇళ్లను కూల్చేశారు. కానీ తర్వాత రోడ్డు పనులు నిలిపివేశారు. ఇది అభివృద్ధి కాదు %-% ప్రజల జీవితాల మీద గిమ్మత్తు చేయడం అని అన్నారు.ప్రభుత్వ పథకాలు కేవలం పేరుకు మాత్రమే. ప్రజలకు అసలు ఆ పథకాలు అందడం లేదు. ప్రచారాలతో మాయ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు అని విమర్శించారు.బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇది ఒక నిరంకుశ పాలనకు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు ఉండటం సహజం. వాటిని అణచివేయడం అనేది ప్రజా హక్కుల ఉల్లంఘన అన్నారు.పోలీసులు ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకుండా, చట్టాన్ని పాటించే స్థిరస్థాయి వ్యవస్థగా ఉండాలి. వాళ్లు అధికార పార్టీకి కాకుండా ప్రజలకు విధేయులుగా పనిచేయాలి అని సూచించారు.మంత్రి పదవి వస్తది అనుకున్నప్పటికీ, మునుగోడు ప్రజలకు ఏ సేవా చేయడం లేదు. నియోజకవర్గానికి కనీస నిబద్ధత కూడ లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇది బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం





కాకినాడ, మే 8 (నిజం ప్రతినిధి): రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కు పురస్కారం అందజేత.ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని రాజభవన్ దర్బార్ హాలులో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్) రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 రక్త దాన కేంద్రాలు నడుస్తున్నాయని అందులో ప్రతి సంవత్సరం 65 వేల రక్త యూనిట్లు పైగా సేకరించడం జరుగుతుందన్నారు .ఇందులో నుంచి అవసరం ఉన్న ప్రజలకు లక్షకు పైగా యూనిట్ల రక్తం ఇవ్వడం జరుగుతుందని, అందులో మూడవ వంతు యూనిట్లు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందే పేద రోగులకు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి కి బంగారు పతకము, పురస్కారం అందజేసి అభినందించారు. జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు విస్తృతంగా అందించుటకు నిరంతరం రెడ్ క్రాస్ జిల్లా కమిటి కి దిశా నిర్దేశాలు చేస్తూ ముందుకు నడపడం విశేషం. కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అందుకున్న ఈ అవార్డు, జిల్లాకే గర్వకారణం. రాష్ట్రవ్యాప్తంగా మానవతా సేవా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న వారికి ఈ అవార్డు విశిష్ట గుర్తింపుగా నిలుస్తుంది..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్లాల్, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ వై డి రామారావు, రెడ్ క్రాస్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ సీఈవో, ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, రాజభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ కన్యకా పరమేశ్వరీ జయంతి ఉ త్సవాలు



మచిలీపట్నం,మే 8,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో వేంచేసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాలు నేత్ర పర్వంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా అమ్మవారికి ఉదయం అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు జరిగాయి.అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి కి,శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి లక్ష మల్లెల అర్చనలు జరిగాయి.మహిళా మాతలచే శ్రీ లలితా సహస్ర నామ పారాయణం,సామూహిక కుంకుమ పూజలు చేశారు.ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి నగరోత్సచవం ఘనంగా జరిగింది.వందలాది మంది భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు.దేవస్థానం అధ్యక్షులు మామిడి మురళీ కృష్ణ,కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,సభ్యులు పూర సురేంద్ర,కారుమూరి రాజేంద్ర ప్రసాద్,లక్ష్మికాంతారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా జర్నలిస్ట్ ల సంఘీభావం



వేములవాడ, మే 8,(నిజం చెపుతాం)పహల్గం ఘటన తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం మద్దత్తు తెలిపింది. ఈ సందర్భంగా వేములవాడలోని తెలంగాణా చౌక్ వద్ద నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు అందరు జై భారత్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదులకు ప్రతి దాడిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూర్ ప్రతి దాడి చేయడం హర్షనీయమని అన్నారు. ఇక ముందు ఉగ్ర దాడులు జరగకుండా భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి నరేందర్, కవ్వల సురేందర్, తోట శేఖర్, బొద్ద భరత్, షాహిద్ పాషా, సదానందం, వెంకటమల్లు, ప్రసాద్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తు తెలియని కోడెను కాపాడిన ఆలయ గోశాల సిబ్బంది



వేములవాడ, మే 8, (నిజం చెపు తాం)వేములవాడ పట్టణంలోని పార్వతీపురం ధర్మశాల వెనుక గల విఐపి రోడ్డు నందు దిక్కుతోచని స్థితిలో ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తు తెలియని కోడెను అటు వైపుగా వెళుతున్న ఆలయ సిబ్బంది గుర్తించి, త్వరితగతిన స్పందించి దేవాలయ గోశాల కు సంబంధించిన అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ తరుణ్ ఆధ్వర్యంలో కోడెకు చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడటం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కోడెమ్రొక్కు రూపేనా సమర్పించడానికి పాలు మరిచిన కోడెలను, జెర్సీ జాతికి సంబంధించినవి కాని కోడెలను, ఎటువంటి అంగవైకల్యం లేని కోడెలను, ఆరోగ్యంగా ఉండే కోడెలను మాత్రమే సమర్పించగలరని, సుదూర ప్రాంతాల నుంచి కోడెలను వాహనాలలో తీసుకువచ్చే సమయంలో కోడెలకు దెబ్బలు తాకకుండా ఉండేలా, ఆలయ గోశాల నుండి కోడెను తీసుకొని నేరుగా స్వామివారికి సమర్పించు మొక్కు తీర్చుకొనుటకు నిజ కోడె పేరు తో దేవాలయము నందు కోడె మ్రొక్కు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకొనగలరని తెలియజేయనైనది.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చర్యలు





కాకినాడ, మే 8 (నిజం ప్రతినిధి):ఇంటర్మీడియేట్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు వివిధ శాఖల అధికారులను కోరారు. గురువారం మద్యాహ్నం ఇంటర్మీడియేట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 12 నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు మొత్తం 21,541 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. వీరిలో 15,933 మంది మొదటి సంవత్సర పరీక్షలకు, 5,608 మంది రెండవ సంవత్సర పరీక్షలకు హాజరౌతారన్నారు. వీరి కోసం జిల్లాలో మొత్తం 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి సంవత్సర పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకూ, రెండవ సంవత్సర పరీక్షలు మద్యాహ్నం 2-30 గంటల నుండి 5-30 గంటల వరకూ సిసి కెమేరాల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. వరీక్షలు సజావుగా నిర్వహించేలా పర్యవేక్షించేచందుకు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హైపవర్ కమిటీ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా పత్రాలు, సామాగ్రి ఉంచిన స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ పంపిణీ, తిరిగి సేకరణ చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను డిఆర్ఓ కోరారు. పరీక్షల తేదిలలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని, వాటి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను పరిక్షల సమయంలో మూసివేయించాలని తహశిల్దారును ఆదేశించారు. జంబ్లింగ్ విధానంలో జరుగుతున్న ఈ పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేందుకు తగిన బస్సు సర్వీసులు నడపాలని ఆర్టిసీ అధికారులకు సూచించారు. వేసవి అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా విద్యార్థులెవరికైనా అస్వస్థత కలిగితే తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఎఎన్ఎం ఆధ్వర్యంలో అన్ని పరీక్షా కేంద్రాలలో మెడికల్ పోస్టులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను కోరారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రత, త్రాగునీరు ఏర్పాట్లు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లు, డిపిఓకు సూచించారు. పరీక్షల సమయంలో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అన్ని పరీక్షా కేంద్రాలలకు కల్పించాలని విద్యుత్ అధికారులను కోరారు. అన్ని శాఖలు సమన్వయంతో ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ వెంకట్రావు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి ఐ.శారద, జిల్లా పంచాయితీ అధికారి వి.రవికుమార్, జిల్లా పరీక్షా కమిటీ సభ్యులు, వివిధ సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాయినగర్ బాబా ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం

### -మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ, మే 8, (నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1476 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర మరియు సాయినగర్ బాబా ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికుమార్ శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప సంపత్ స్వప్న దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన గాదె మధుసూదన్ రెడ్డి.



బాపట్ల ( నిజం చెపుతాం)మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి కేంద్ర కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గ స్థితిగతుల గురించి తెలియజేసిన %ూ=జూ% పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి అదేవిధంగా సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇంకొల్లు ఎంపీటీసీషేక్ అయష బుడే టిడిపిలో చేరారు గాదె మధుసూదన రెడ్డి గారు నియోజకవర్గ పగ్గాలు చేపట్టిన నాటి నుండి పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారు. ఆయన మీద భరోసాతో తిరిగి ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి సమక్షంలో సొంతగూటికి చేరారు,వీరితోపాటు వైసిపి సీనియర్ నాయకులు భవనం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలలి

### -శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను అడ్మిషన్ చేసి తరవాత తల్లిదండ్రులు బాధపడకూడదు

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల




ఇల్లంతకుంట మే 8(నిజం చెపుతాం )ఇల్లంతకుంట మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు.సిరిసిల్ల బ్రాంచ్ కి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ యాజమాన్యం ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని పలు గ్రామాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నరన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ పాఠశాలను రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పర్మిషన్ రాకముందే శ్రీ చైతన్య పాఠశాల ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం చేశారాని పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫిజులతో రాష్ట్రంలో విద్యార్థుల బలి తీసుకుంటున్న సంస్థ శ్రీ చైతన్య అని హెగ్దేవా చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల రావటమే అన్నారు. పాఠశాలలో చదువులు చెప్పానికి వెల్లె వారికి 25 అడ్మిషన్లు తీసుకురావాలని టార్గెట్ పెట్టి ప్రలోభలకు గురి చేస్తున్న పరిస్థితి అన్నారు. ముందస్తు అడ్మిషన్ల కోసం తిరిగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# లిజిల్లాలో వేగంగా ధాన్యం రవాణా,





### - కొనుగోళ్లు కేంద్రాల నుండి ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలింపు.

మహబూబాబాద్ మే 08 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్, కేసముద్రం క్లస్టర్ కు రమేష్‌లి లకు నియమించి ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలిస్తున్నారు డిమాండ్కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేసి రెడీగా ఉన్నారు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ధాన్యం కొనుగోళ్ల, రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వాహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేస్తూ ఉన్నారు ఈ రోజు ఉదయం నుండి కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది. అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు ,ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కేసముద్రం మండలం లోనీ తాళ్లపూసపల్లి, కోరుకొండపల్లి, కల్వల , మహమూద్ పట్నం, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రవాణా చేస్తూన్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ , రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కొనుగోళ్లు కేంద్రాల నుండి ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే పంపాలి.

### -అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) కే, వీర బ్రహ్మాచారి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 8,( నిజం చెప్తాం న్యూస్).ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్, కేసముద్రం క్లస్టర్ కు రమేష లకు నియమించి ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలిస్తున్నారు, డిమాండ్కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేసి రెడీగా ఉన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ధాన్యం కొనుగోళ్ల, రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేస్తూ ఉన్నారు. ఈ రోజు ఉదయం నుండి కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది. అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు ,ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కేసముద్రం మండలం లోనీతాళ్లపూసపల్లి, కోరుకొండపల్లి, కల్వల , మహమూద్ పట్నం, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రవాణా చేస్తూన్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ , రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# తలసీమియా వ్యాధి గురించి ప్రజల్లోఅవగాహనకలిగించాలి.

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్, రవి రాథోడ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.8, (నిజం చెప్తా%శీ% న్యూస్).

క్షేత్రస్థాయి సిబ్బంది తలసీమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు .ప్రపంచ తలసీమియా దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసు తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిద సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీ ని వుద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ 2025 ప్రపంచ తలసేమియా దినోత్సవం యొక్క థీమ్ " తలసేమియా కోసం కలిసి సమాజాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం అని ." ఈ థీమ్ తలసీమియాతో బాదపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి సమిష్టి ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. జిల్లాలో దాదాపుగా 167 మంది చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని , ఇది ఒక జన్యు సంబంధమైనటువంటి వ్యాధి అని, వ్యాధితో బాధపడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలని అలాగే మేనరిక వివాహాలు కూడా సరికాదన్నారు. వీరికి తరచుగా రక్త మార్పిడి అవసరము ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాధి లక్షణాలను మనం గుర్తించవచ్చునని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని మొహం పీక్కుపోయినట్లుగా ఉండి నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్యం బారిన పడతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి రక్త మార్పిడి అవసరం ఉంటుందని అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు అలాగే గర్భవతి కావాలనుకున్నప్పుడు తప్పనిసరిగా తలసీమియా స్క్రీనింగ్టెస్ట్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర0మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిస సిబ్బంది, టీ హబ్ మేనేజర్ అనురాధ, హెచ్ ఈ ఓ కేఎల్ఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవి రాజు, హెల్త్ అసిస్టెంట్ లు లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ బ్రమ్మాచారి , ల్యాబ్టెక్నీషియన్లు,ఏఎన్ఎంలు ,ఆశాలు, ఫిజియో థెరపిస్ట్ లు, డిఐఈసిగ మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేసి పూర్తి అధికారం అధికారులకు ఇవ్వాలి

### - బిఎస్పీ అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 8: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథులుగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్, జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తూ ప్రభుత్వ అధికారులును పక్కదారి పట్టిస్తున్నారని, నిరుపేదలను ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికార పార్టీ నాయకులు అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని, నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. లేని ఎడల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇండ్ల మంజూరు సమాచారాన్ని సేకరించి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లోని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ని బాధ్యులను చేస్తూ గూడు లేని నిరుపేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలను రద్దు చేసేంతవరకు వివిధ రూపాలలో పార్టీ కార్యచరణ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు 26000 కనీస వేతనం ఇవ్వాలి.

### -మే 20న జరిగి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేను జయప్రదం చేయండి.

### -మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 8,( నిజం చెపుతాం న్యూస్).మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ కోరారు గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల జిల్లా స్థాయి సమావేశం కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులకు సంఘం పెట్టుకునే, సమ్మె చేసే హక్కులు కఠిన తరం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని దినం వస్తుందని ఇది కార్మికుల హక్కులను కాలరాస్తూ వారిని నరకకూపంలోకి నెట్టడమే అన్నారు. కార్మిక చట్టాలు అమలులో ఉన్న నేటి తరణంలోనే మున్సిపల్ కార్మికులను కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్ట పరిధిలోకి తీసుకురావాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇతర మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని ఇప్పటికే పోరాడుతున్నామనీ ఇక కొత్తగా లేబర్ కోడ్స్ అమలైతే కార్మికుల బ్రతుకులు దుర్భరమవుతాయని అందుకే దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆద్వర్యంలో మే 20 న జరుగు సమ్మేలో మున్సిపల్ వర్కర్స్ కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరిగుంట్ల నాగన్న, కేసముద్రం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగీలాల్, ఆవుల వీరన్న, పుచ్చకాయల లక్ష్మి, మంజుల, హేలేంద్ర, వెంకటమ్మ, టేకుల శ్రీనివాస్, భాస్కర్, దర్శనం మధుసూదన్ పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 8(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాతలాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలులిదేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు?ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపిందిలికానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా?సి ఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల?లిసీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అనిసూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం,దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం: భారత రక్షణ శాఖ ప్రకటన

జమ్మూకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న కీలక సైనిక స్థావరాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసేందుకు యత్నించగా, భారత భద్రతా దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ సంభవించలేదని స్పష్టం చేసింది.జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లలోని సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు యత్నించినట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. శత్రువుల నుంచి ముప్పును పసిగట్టిన వెంటనే, భారత సైన్యం నిర్దేశిత కార్యాచరణ నిబంధనలకు అనుగుణంగా ప్రతిస్పందించిందని, కైనెటిక్ (భౌతిక) మరియు నాన్-కైనెటిక్ (అభౌతిక) సామర్థ్యాలను ఉపయోగించి ఈ ముప్పులను తక్షణమే నిర్వీర్యం చేసినట్లు అధికారులు వివరించారు.భద్రతా దళాల సత్వర ప్రతిచర్య వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని, సైనిక ఆస్తులకు కూడా ఎటువంటి నష్టం కలగలేదని రక్షణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి భారతదేశం ఎల్లప్పుడూ పూర్తిగా సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. సరిహద్దుల్లో ఎలాంటి దుందుడుకు చర్యలనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని రక్షణ వర్గాలు వ్యాఖ్యానించాయి.

# నూతన పోప్‌గా కార్డినల్ రాబర్ట్ ప్రివోస్ట్... అమెరికా నుంచి తొలి పోప్!

ప్రపంచ క్యాథలిక్ క్రైస్తవుల మత గురువుగా, నూతన పోప్ గా అమెరికాకు చెందిన కార్డినల్ రాబర్ట్ ఫ్రాన్సిస్ ప్రీవోస్ట్ ఎన్నికయ్యారు. ఆయన లియో-14 పేరుతో బాధ్యతలు స్వీకరించనున్నారు. సిస్టీన్ చాపెల్ పైనుంచి తెల్లటి పొగ వెలువడటంతో, కాన్‌క్లేవ్ రెండో రోజే నూతన పోప్ ఎన్నిక పూర్తయినట్లు సంకేతాలు వెలువడ్డాయి. 69 ఏళ్ల ప్రీవోస్ట్, చరిత్రలో పోప్‌గా ఎన్నికైన తొలి అమెరికన్ కావడం విశేషం.చికాగో, ఇల్లినాయిస్‌కు చెందిన ప్రీవోస్ట్, ప్రపంచవ్యాప్త అనుభవమున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన తన వృత్తి జీవితంలో ఎక్కువ భాగం దక్షిణ అమెరికాలో మిషనరీగా గడిపారు. పెరూలో బిషప్‌గా కూడా సేవలందించారు. ఇటీవలి కాలం వరకు వాటికన్‌లో బిషప్‌ల నియామకాలకు సంబంధించిన కీలక కార్యాలయానికి ఆయన నాయకత్వం వహించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 140 కోట్ల మంది క్యాథలిక్‌లకు ఆయన ఆధ్యాత్మిక మార్గదర్శిగా వ్యవహరించనున్నారు. పోప్ ఫ్రాన్సిస్ చేపట్టిన సంస్కరణలను లియో-14 కొనసాగిస్తారని భావిస్తున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

### -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




వేలేరు మే 8(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చొప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమామానులు తగు రీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇకపై ఏవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే డయల్ నెంబర్ 100 సమాచారం ఇవ్వాలని కమీషనర్ ప్రజలకు సూచించారు.

# ఏటూరునాగారంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు






ఏటూరునాగారం నిజం న్యూస్ మే 7: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, మండల పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ములుగు జిల్లా కేంద్రంలో సుమారు రూ. 5 కోట్లతో, మంగపేటలో రూ.52 లక్షతో నూతన బస్టాండు, ఏటూరునాగారంలో రూ. 4.50 కోట్లతో బస్ డిపో మంజూరు చేయడం చాలా శుభపరిణామమని, ఏజెన్సీ ప్రజల రవాణా అవసరాలు తీర్చడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తుందన్నారు. మంత్రి ప్రభాకర్, సీతక్కలు ఏజెన్సీ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన తెలిపారు. ఏటూరునాగారం బస్ డిపో మంజూరు తో మండలానికి రవాణా శాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సేవలు అందుబాటులోకి వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ కు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పనితీరును కనపరిచిన అధికారులకు అవార్డు అందజేత.







ఏటూరునాగారం(ములుగు) మే8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పేదరికం నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన సొసైటీ లో ఉత్తమ పని తీరును కనపరిచిన ములుగు జిల్లా సెర్ప్ అధికారులకు ప్రభుత్వం అవార్డు అందజేసింది.గురువారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారిసంపత్ రావు అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 2024 ఆర్థిక సంవత్సరంలో 226 కోట్లకు గాను 235 కోట్లను అందించేందుకు గాను రాష్ట్ర స్థాయి లో ఉత్తమ స్థాయిలోప్రతిభకనబర్చినందుకు అందించడం జరిగిందని అన్నారు. ఎస్ హెచ్ జి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సంబంధిత అధికారులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రానున్న రోజులలో సంబంధిత అధికారులు ఉత్తమ పనితీరును కనపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్ఫ్ సీఈవో డి. దివ్య, ములుగు జిల్లా అదనపు డిఆర్డిఓ జి. బాలస్వామి, జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ప్రతిభ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) మే8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ ప్రతిభను పెంపొందించుకోవడానికి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ప్రతిభా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో 30 రోజులపాటు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతుందని, ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈనెల 19న ప్రారంభం కానున్న శిక్షణ కార్యక్రమంలో ఈనెల 19 నుండి 24 వరకు అర్థమెటిక్, 26 నుండి 31 వరకు రీజనింగ్, జూన్ 2 నుండి 6 వరకు జనరల్ ఇంగ్లీష్, 9 నుండి 17 వరకు సామాన్యఅధ్యాయనం, 18 నుండి 24 వరకు మాక్ పరీక్షలు, రివిజన్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల సన్నద%శీ% కోసం నైపుణ్యాలు జ్ఞానోదయం పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# గాలి జనార్ధన్ రెడ్డిపై అనర్హత వేటు: ఎమ్మెల్యే పదవి రద్దు

కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, గంగావతి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డిపై కర్ణాటక శాసనసభ అనర్హత వేటు వేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించడంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ మేరకు కర్ణాటక శాసనసభ కార్యదర్శి ఎం.కె. విశాలాక్షి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.విశాలాక్షి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, "హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు, సీసీ నెం.1 ఆఫ్ 2012లో గంగావతి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక శాసనసభ సభ్యుడు జి. జనార్దన్ రెడ్డిని దోషిగా నిర్ధారించినందున, ఆయన దోషిగా తేలిన తేదీ అనగా 2025 మే 6 నుంచి కర్ణాటక శాసనసభ సభ్యత్వానికి అనర్హులుగా ప్రకటించడమైనది" అని పేర్కొన్నారు.

# సీతారామ మరో కాళేశ్వరం....

### -తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల.



గార్ల, మే 8, నిజం న్యూస్: – సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీ డిజైన్, రీ ఇంజనీరింగ్ తో ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మారిందని విశ్వ జంపాల ఆరోపించారు.తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గురువారం నాడు గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ హాల్ లో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నైనది. ఈ సమావేశంలో విశ్వ జంపాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదటి నిర్దేశిత ప్రాంతాలైనా ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గ ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వకుండా తీరని ద్రోహం చేశారని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్, రీ ఇంజనీరింగ్, రీ ఎస్టిమేషన్ తో ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుని, నాణ్యత లోపించడమే గాక ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాలను విస్మరించడం జరిగిందని విశ్వ జంపాల అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజాధనం విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతుందన్నారు. 100 మందికి పైగా ప్రస్తుతం సంతకాలతో దేశంలో, రాష్ట్రంలో ఉన్న 100 మంది అధికార, అనధికార, రాజకీయ ప్రముఖులకు సీతారామ ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలు, అన్యాయం గురించి వివరిస్తూ లేఖలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదీన గార్ల మండల కేంద్రంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జలసాధన కమిటీని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కుల సంఘాలతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మండల కార్యదర్శి అలువాల సత్యవతి సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుగులోత్ సక్రు టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ పానుగంటి రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, టిడిపి మండల నాయకులు రంగరాజు శివాజీ కత్తి సత్యం బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం తెలంగాణ గిరిజన సంఘం నాయకులు బానోత్ హరినాయక్ బిజెపి మండల నాయకులు అజ్మీర రాము, న్యూ డెమోక్రసీ నాయకులు మాలోత్ మాన్య నాయక్ నాయకులు చిలక నరసయ్య సంగిశెట్టి ప్రభాకర్, అంకె పాక కిరణ్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# జర్నలిస్టులు అంటే విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

### -నిత్యం నేర్చుకోవడం అనే లోతుల్లోకి దూకుతూ.....ఉండటం జర్నలిస్ట్ విధి.

బయ్యారం:మే. 08.(నిజం చెపుతాం) జర్నలిస్టులు అంటే వీరిలో కొందరు మేధావి వర్గాలకు అర్హత కలిగిన వ్యక్తులు ఉంటారు.వాస్త వానికి జర్నలిస్టులు ఈ సమాజంలో గౌరవ,మర్యా దలు పొందుతున్నారంటే వీరిని చాలామంది మేధా వులుగా చూస్తారు.అయితే జర్నలిస్టులను మేధావులు గా చూడటం అనేది ఒకప్ప టి మాట.మరి ఇప్పటి జర్నలిస్టులను మేధావులు గా చూస్తున్నారా...?అంటే చూ...స్తూ...న్నారు.అని చెప్పేందుకు కొంత సంకో చిస్తూ చెప్పాల్సిన పరిస్థి తులు ఉన్నాయి.అయినా నో ప్రాబ్లం, జర్నలిస్టులుగా ఉన్నవారిలో కొందరు నూతన జర్నలిస్టులు కూడా మేధావులుగా గుర్తింపు పొందాలి అంటే ఏ విధమైన ప్రయత్నం,ఆ ప్రయత్నంలో లోపాలు లేకుండా ధైర్యంగా ముంద డుగు వేస్తూ ప్రయాణం చేయాలి.మరి ముఖ్యంగా జర్నలిస్ట్ అనబడే వ్యక్తి నిత్య విద్యార్థిగానే ఉండా లి.నేను పెద్ద జర్నలిస్ట్ ని,నాకు అంతా తెలుసు అనుకోవడం సరికాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందుకోలేని పరిస్థితులకు ఎదురీదలేక టెక్నాలజీ వాకిట బొక్కబోర్లా పడి పోయిన సీనియర్ జర్నలి స్టులను చాలామందిని చూస్తూనే ఉన్నాం.ఏదో నాలుగు అక్షరాలు రాయగలుగుతున్నాం,మనల్ని మించిన జర్నలిస్ట్ ఎవరున్నారు అనే హోదా ని అతిగా ప్రదర్శించేకన్నా ప్రతి జర్నలిస్ట్ కి విషయ పరిజ్ఞానం,సంభాషణల చాతుర్యం వంటివి చాలా ముఖ్యం.ఇక్కడ మరి ముఖ్యంగా తెలుసుకోవా ల్సిన విషయం ఏమంటే, ప్రతి వ్యక్తి తనకు తెలియని విషయాలను తెలుసుకు నేందుకు,అది ఏమిటి..., అది ఎక్కడ,ఎప్పుడు..., ఎందుకు....,ఎలా.... ఎవరు....,అనే లోతుల్లోకి దూకి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ విధానం అనేది నూతన జర్నలిస్టులకు చాలా అవసరం. ఇది కేవలం నూతన జర్నలిస్టులకు మాత్రమే కాదు.నేర్చుకోవ డం అనే లోతుల్లోకి దూక డం,అన్ని విషయాలను తెలుసుకోవడం జర్నలిస్టు లు అందరికీ అవసరమే. అంటే మనం కాలాను గుణంగా మార్పు చెందు తూ...పరిస్థితులను తట్టుకుని,ఎదుర్కొని నిలబడటంలో కూడా మనల్ని మించినవారు లేరనేంత మేధావులుగా ఉండాలని నా అభిప్రాయం.ఎటు తిరిగి పత్రికా రచయి త లంటే మేధావులన్న భావన ఈ సమాజంలో బాగా నాటుకుపోయింది. జర్నలిస్టులకు చాలా విషయాలు తెలిసి ఉంటాయి అని కూడా మన రాజకీయవేత్తలు, ఇతరులు అనుకుంటూ ఉంటారు. అలా అనుకోవ టానికి కారణం లేకపోలే దు.మన పత్రికలలో ప్రచు రించే అనేకానేక రకాల విషయాలను విలేఖరులు సైతం రాస్తుంటారు. అయితే ఇక్కడ విలేకరి, జర్నలిస్ట్ అనేవారు ఒకే సమూహంలోని వారు గనుక తమకంటే ఎక్కువ విషయాలు మనకు తెలిసి ఉంటాయని ఎదుటి వారు భావించటం ఏ మాత్రం తప్పుకాదు.అందుకేఈ దృష్ట్యా ప్రతి విలేఖరి విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొం దించుకోవాలి. మీరు పని చేసే పత్రికకు ఎంత గౌరవం ఉందన్న దాన్నిబట్టే మీకు గౌరవం వుంటుందను కోవటం పొరబాటు.మీరు పనిచేసేది ఏ చిన్న పత్రిక అయినా మీకు పది విష యాలు తెలిసి ఉంటే ఎదుటివారి మన్ననకు పాత్రులవటం ఖాయం.మీ తోటి విలేఖరుల్లో కూడా మీకు గౌరవం పెరగటం కూడా జరుగుతుంది. వారికి ఏవైనా సందేహాలు తలెత్తితే మీ లాంటి వారిని సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలను కుంటారు.కానీ ప్రస్తుతం ఇలా జరగడం కన్నా..... నూతన జర్నలిస్టులు ఏంటి....వాళ్ళను అడిగేది అనే లెక్కల్లో ఉ ంటే.... కొంతమంది సీనియర్ జర్నలిస్టులు కూడా జూనియర్ జర్నలిస్టుల పట్ల హోదాలు ప్రదర్శిస్తు న్నారు.ఈ విధానం మెరు గైన జర్నలిజాన్ని కాపా డుకోవడానికి ఒక పద్ధతి. ఇక జర్నలిస్టులు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవటానికి పెద్ద,పెద్ద చదు వులతోనే పనిలేదు జర్నలి జంపై ఆసక్తి,అభిరుచి, నేర్చుకోవాలన్న పట్టుదల ఉండాలే కానీ అసాధ్యమ న్నది లేనేలేదు.తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా కొంత ప్రావీణ్యం సంపాదిం చుకోవటం చాలా అవస రం.ఎందుకంటే ప్రపంచ వ్యాప్తంగా ఇంగ్లీషు భాష నుండి మనకు చాలా సమాచారం లభిస్తుంది. ఒక సభలో పాల్గొన్న వక్త ఇంగ్లీషులో ప్రసంగిస్తుంటే అది అర్థం చేసుకోలేని స్థితి లో ఉన్నప్పుడు మనకు లోలోపల మధన పడటం ఉంటుంది.ఆయనేం చెప్తు న్నాడో పక్కవారిని అడిగి తెలుసుకోవటానికి మనకు నామోషీగా అనిపిస్తుంది. ఇక్కడ ఓ సంఘటన చెప్ప డం అప్రస్తుతం కాదు.ఒకా నొక యూనివర్శిటీ సెమినా ర్ హాలులో ఎప్పుడూ ఏదో ఒక అంశం మీద సదస్సు లు జరుగుతుండేవి.ఒక విలేఖరి ఆ సదస్సులు జరిగేటప్పుడు ప్రతిసారీ ఆలస్యంగా వచ్చేవాడు. ఫలానా చోట అలస్యం అయిందనీ, వక్తలు ఏమేం మాట్లాడారో నాలుగు ముక్కలు చెప్పమని సాటి విలేఖరులను అడిగేవాడు. వాళ్ళు చెప్పింది.నోట్ చేసుకుని వార్తరాసే వాడు. ఇంతకీ ఇన్ని తిప్పలకు అసలు కారణం ఏమంటే ఆ విలేఖరికి ఇంగ్లీషు ప్రావీణ్యం లేకపోవటం, ఇంగ్లీషు ప్రసంగాలు రావు, కనుక సమయానికి వెళ్తే పక్కవారిని అడగటానికి చిన్నతనంగా ఉంటుంది. అలస్యంగా వెళ్తే పక్కవా రిని అడిగి తెలుసుకోవ చ్చు.నిజానికి ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం ఆల స్యంగా రావటం కాదు. ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యం సంపాదించడానికి చిత్తశు ద్ధితో ప్రయత్నం మొదలెడి తే చాలా వరకు తిప్పలు తప్పుతాయి.ఇంగ్లీషు అర్థం చేసుకోలేక పోవటం, మాట్లాడలేక పోవటం అనే ది మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.నిజానికి ఎవరూ పరిపూర్ణులు కారు.ప్రతివారిలోనూ ఏవో లోటుపాట్లు ఉంటాయి. వృత్తిపరమైన అవసరాల దృష్ట్యానైనా ఇంగ్లీషులో ఒక స్థాయి ప్రవేశం పొంద టం తప్పనిసరి.ఇంగ్లీషు పత్రికలను అధ్యయనం చేయాలి.ఏ ఇంగ్లీషు లెక్చర ర్ దగ్గరకో ట్యూషన్‌కు ఇంగ్లీషు గ్రామర్,వాక్య నిర్మాణం, కమ్యూనికేషన్ స్కిల్సు పెంపొందించుకోవ డానికి ప్రయత్నించాలి. ఇలా చేయటం ద్వారా భాష కారణంగా ఏర్పడిన జంకు అనేది తొలగిపోతుం ది.తప్పులు దొర్లినా ధైర్యం గా ఇంగ్లీషులో మాట్లాడ గలిగినపుడు దానంతట అదే పట్టు వస్తుంది.కావా ల్సిందల్లానేర్చుకోవాలన్నఆశయం,ఆరాటం,పట్టుద ల మాత్రమే.ఇదే నేర్చుకోవ డం అనే లోతుల్లోకి ధైర్యం గా దూకితేనే ఓ మంచి జర్నలిస్టుగా రాణించడం జరుగుతుంది.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 08 (నిజం చెపుతాం)లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కావున ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: 9441947339 లకు సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, వ్యాయామం పట్ల శ్రద్ధ పెట్టాలి..





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 08 (నిజం చెపుతాం)ఇటీవల వచ్చిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు గురువారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని అందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అభినందించారు.ముఖ్యంగా జిల్లా నుండి అమ్మాయిలు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం, అత్యధిక మార్కులు అమ్మాయిలే సంపాదించడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 3 గిరిజన అమ్మాయిలు జేఈఈ మెయిన్ కు ఎంపిక అయ్యారని వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఇప్పుడు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్పూర్తిదాయకులనీ మండల విద్యా అధికారులు పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల్లో స్పూర్తి నింపాలని సూచించారు. విద్యార్థులకు ఇది ప్రారంభం మాత్రమే అని భవిష్యత్తులో చదువుతో పాటు వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటూ చదువుతో పాటు ఆరోగ్యాన్ని సంతులనం పాటించాలని సూచించారు.ఇప్పుడు సన్మానం పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ లో సీట్లు సాధించే విద్యార్థులకు తన ఇంట్లో భోజనానికి ఆహ్వానిస్తానని అన్నారు.జిల్లా నుండి ఉత్తమ మార్కులు పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సైతం కలెక్టర్ చేతుల మీదుగా మొత్తం 50 మంది విద్యార్థులకు సన్మానం చేశారు. విద్యార్థులకు మెమెంటో తో పాటు వారి జీవితంలో ఉత్తేజపరిచే విధంగా ఎ.పి. జె కలాం రాసిన ఇగ్నైటెడ్ మైండ్స్ పుస్తకాని బహుకరించారు.జిల్లా విద్యా అధికారి అబ్దుల్ గని, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎ.అంజయ్య, ఏ. సి. జి గణేష్, మండల విద్యా అధికారులు, ప్రినిపాల్స్, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

## - డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం పాలిటెక్నిక్ యందు బీసీ హాస్టల్ లో నిర్వహించిన మాదకద్రవ్యాల ను ఉద్దేశించి ముఖ్య అతిథి డిప్యూటీ లీగల్ డిఫెన్స్ ఉత్తరయ్య మాట్లాడుతూ రాజ్యంగ పర చట్టాలపై అవగాహన కల్పిస్తూ క్రీడాకారులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థల పట్ల అప్రమత్తంగా ఉండి మానసిక దృడ సంకల్పం తో జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని పేర్కొన్నారు.నేటి సమాజం లో డ్రగ్స్ మహమ్మారి ని నిర్మూలించేందుకు టోల్ ఫ్రీ నంబర్:1908 కు సంప్రదించాలని కోరారు.అదే విధంగా 18 సం,, లోపు బాలురు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం ను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఉత్తరయ్య,లీగల్ సర్వీసెస్ పారాలిగల్ వాలంటీర్లు బంకల రవి, హాస్టల్ వార్డెన్ నరేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# మహిళ సాధికారత కై ప్రభుత్వం విశేష కృషి

## - బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకురాలు మడావి రమాదేవి



బోథ్ నియోజకవర్గ ఇంచార్జి మే 08 ( నిజం చెపుతాం ): నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయం నందు సోనాల మండలం ఘన్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు సర్పంచ్ గా ఎంపీటీసీగా పోటీ చేసి అపూర్వ అనుభవం గల ఆదివాసి బిడ్డ మడవి రమాదేవి నీ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారుఆడే గజేందర్ ఈ సందర్భంగా మడవి రమాదేవి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత బస్సు 500 కు సిలిండర్ వడ్డీ లేని రుణాలు ఇలా గొప్ప పథకాలు అందిస్తూ అభివృద్ధి చేస్తుందని అట్టి అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సోనాల మండల సీనియర్ నాయకులు గాజుల పోతన్న సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల యాత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం పోతారెడ్డి సద్దాం పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు






## - లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ఎం.రఘు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 08 (నిజం చెపుతాం)గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం ఎదుట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం.రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టబోతుంది అందులో ఇందులో భాగంగా మన జిల్లాలో గోపాల్పేట మండల కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని భూభారతి చట్టా న్ని ప్రారంభించారు ఈ చట్టం ప్రకారం భూ రికార్డుల పరిశీలన కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా న్యాయవాది ఏం రఘు మాట్లాడుతూ భూభారతి చట్టం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రికార్డులో తప్పులను సవరణ చేస్తూ వారసత్వంగా వచ్చిన భూములకు విచారణ చేసే ముందు నిర్ణీత కాలంలో 30 రోజులలో విచారణ పూర్తి చేసి పాసు పుస్తకం ఇష్యూ చేస్తారు 30 రోజుల్లో విచారణ పూర్తి చేయకపోతే ఆటో మెటిక్ గా మ్యుటేషన్ పూర్తి అవుతుంది, కొత్త భూభారతి పాస్ పుస్తకంలో భూమిపటం ముద్రించి రైతులకు అందజేస్తారు. అలాగే భూధార్ కార్డుతో పాటు ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఇస్తారు చేస్తారు. వీటిపై ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రెండంచెల ఆపిల్ వ్యవస్థను ఈ చట్ట ప్రకారం ఆర్డిఓ కి మరియు జిల్లా కలెక్టర్ కి అధికారులు ఇచ్చారు. ఈ చట్ట ప్రకారం వ్యవసాయ భూములతో పాటు ఇంటి స్థలాలకు హక్కుల రికార్డు సరిచేసి ఇస్తారు. ఈ చట్టంలో సాదా బై నామలకు పరిష్కార మార్గాలు చూపిస్తుంది. అలాగే సెక్షన్ 15(8) రూల్ 16 ప్రకారం రైతులు ఉచిత న్యాయం పొందడానికి ఈ చట్టంలో అవకాశం కల్పించారు,రైతులు ఉచిత న్యాయ సాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయం పొందవచ్చని ఈ కార్యక్రమంలో గోపాల్ పేట రెవిన్యూ తాసిల్దార్ పాండు నాయక్, ఎం.ఆర్.ఐ యాదయ్య, శేషయ్య, శ్రీదేవి మదనమ్మ, కవిత, రమేష్, దివ్యభారతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ శ్రీ సరస్వతీ శిశు మందిరం గీతా భవన్ లో భగవద్గీత వేసవి శిబిరం...



గండిపేట్, మే 8 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గీతా భవనం లో శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత వేసవి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మన సనాతన ధర్మాన్ని, భగవద్గీత మహోన్నతిని మన హిందూ సమాజానికి అందజేయాలన్న సదుద్దేశంతో ఉచిత భగవద్గీత నేర్పించే శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ఈనెల 10వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గీతా మందిర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి ఐదు సంవత్సరాల పైబడిన వారు, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని వారు తెలిపారు.

# నూతన ఎస్సై కీ సన్మానం...



తలమడుగు మే 08 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల తలమడుగు మండల ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న ఎస్సై రాధిక ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు రూయ్యడి బారసా నాయకులు మాజీ ఎంపీటీసీ బదుర్ నర్సింలు జువ్వక నర్సింగ్ గ్రామము లో గల పలు అంశాల మీద ఎస్సై తో చర్చించారు ఎస్సై రాధిక మాట్లాడుతూ అసంఘాటీత కార్యకలాపాలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావలని అదే విధంగా రెచ్చగొట్టే కార్యక్రమాలు గాని శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవ్వరు నడుచుకోరాదాని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికీ తెలుపలని లేదా సమాచారం అందించాలని ప్రజలు కూడా భద్రత విషయాలలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసులకు సహకరించాలని అసంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. వీరి వెంట మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి భూమన్న గోక వీపుల్ రెడ్డి ఎల్చాల రాకేష్ ఊరుకొండ దత్తు పాల్గొన్నారు

# కార్పొరేట్ కు దీటుగా ఏటూరునాగారం గిరిజన బాలికల డిగ్రీ కళాశాల విద్యా విధానం...

ఏటూరు నాగారం (ములుగు) మే8 నిజంచెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వం 2017 వ సంవత్సరంలోటిజి టి డబ్ల్యూ ఆర్ డి. సి(జి) ములుగు కళాశాలను మన ప్రభుత్వం స్థాపించింది. ఆ తర్వాత 2017 నుండి ఉన్నత విద్య లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్న గిరిజన విద్యార్థులకు ఇది ఒక వరంగా మారింది . దీంతో ప్రతి ఏడాది ఈ గిరిజన కళాశాలలో సీట్లకు డిమాండ్ పెరుగుతూ వస్తుంది. అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పొందిన నెట్ సెట్ పీహెచ్డీ పట్టభద్రులైన అధ్యాపకులచే తరగతి గదిలో బోధన మెరుగైన విద్యా విధానాలు పొందుతున్న విద్యార్థులు నేటి సమాజంలో ఐటీసీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించుకొని గిరిజన డిగ్రీ కళాశాలలో చదివిన మా విద్యార్థులు నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్ , స్టేట్ ఎలిజిబుల్ టెస్టులో అర్హత సాధించారు. మరి కొంతమంది విద్యార్థులు హెచ్ సి యూ లో సీట్లు సాధించి సత్తా చాటారు.

### గ్రంథాలయ వినియోగం....

మా గిరిజన గ్రంథాలయ డిగ్రీ కళాశాలలో అన్ని గ్రూపులకు సంబంధించిన తెలుగు అకాడమీ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని విద్యార్థులు ఉపయోగించుకొని యుపిపిఎస్సి గ్రూప్స్ నెట్, సెట్ మొదలగు రంగాలలో సత్తా చాటుతున్నారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నిపుణులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వలన వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. అలాగే మా కళాశాలలో కంప్యూటర్ నేర్చుకునే వేసులుబాటు కలదు. దీనివలన ఇంటర్నేషనల్, నేషనల్, స్టేట్ కంప్యూటర్ ల్యాబ్ ఐటీసీ బోధన డిజిటల్ ఎక్స్పరిమెంటల్ ల్యాబ్స్లో వినియోగం ద్వారా బి ఎ, బీకాం, ఎంపీపీ ఎస్, మొదలగు విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్ ల్యాబ్స్ అన్ని తరగతులకు ఉపయోగపడే ఐటిసి









క్లాస్ రూమ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, సౌకర్యం వినియోగించుకొని మా కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు.

### లిక్రీడారంగాలు ఉద్యోగాల్లో సత్తా చాటుతున్న విద్యార్థులు...

ఈ గిరిజన డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లోనూ, ఉద్యోగాల్లోనూ సత్తా చాటుతూ ఔరా అనిపించుకున్నారు. వివిధ క్రీడల్లో 50 మంది విద్యార్థులు స్టేట్, డిస్టిక్ గ్రామీణ పోటీల్లో గెలుపొందారు. చాలామంది విద్యార్థులు సౌత్ జోన్ నేషనల్ ఆల్ ఇండియా క్రీడలలో రాణిస్తున్నారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధిస్తున్నారు.

### పోషక విలువలతో కూడిన ఆహారం....

మా డిగ్రీ కళాశాలలో ప్రామాణికమైన నిపుణుల సలహా మేర పోషక విలువలతో కూడిన ఆహారం ఇవ్వడం జరుగుతుంది. పాలు గుడ్లు మాంసాహారం, ఇరుగు,నెయ్యివాతావరణానికి అనుకూలమైన ఆకుకూరలు మరియు సీజనల్ ఫ్రూట్స్ కూడా ఇవ్వబడును. సాయంకాలం సమయంలో భాగంగా స్నాక్స్ లో పల్లి పట్టి బీట్రూట్స్ మొదలగు స్నాక్స్ ఇవ్వబడును. విశాలమైన భోజనశాల, పరిశుభ్రమైన నీటి వసతి, మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం కలదు.

### మెరుగైన వైద్యం....

360 రోజులు 24 గంటల వైద్య సౌకర్యం కలదు.లిలి2025 26 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవిప్రిన్సిపల్ శ్రీ వాణి:లి మా కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ గ్రూపులు. బిఎ, బి కం (సి ఎ బీకాం జనరల్, ఎంపీసీ, ఎంపీసీఎస్, బి జెడ్ సి గ్రూప్స్ అందుబాటులో కలవు. పూర్తి వివరాలకై సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 8332 864 686, 9441804065

# సీఎస్కే విల్లాలో డివైడర్ల తొలగింపు, చెట్ల నరికివేత పై ఫిర్యాదు

**- మున్సిపల్ కమిషనర్ కు, తహసిల్దార్ కు, ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు**



షాద్ నగర్ (నిజం చెపుతాం)బీ మే 8 పట్టణానికి తలమానికంగా మారిన సీఎస్కే విల్లాలో, విల్లాలోని యజమానులందరూ కాలనీ అభివృద్ధి కొరకై, ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్లు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే ప్రతి ఎలక్షన్లలో లాగానే ఈ సంవత్సరం కూడా గత కమిటీ పదవి కాలం పూర్తయి తిరిగి కొత్తగా కొత్త కమిటీ కై ఎలక్షన్లు జరుపుకోవాల్సిన తరుణంలో కాలనీ అభివృద్ధి పనుల పేరిట కొంతమంది పెద్ద మనుషులు డివైడర్లను తొలగించడం, డివైడర్ల మధ్యలో పర్యావరణ పరిరక్షణ కొరకై, పర్యావరణం సమతుల్యం దిశగా నాటిన చెట్లను పూర్తిగా నరికి వేయడం, ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న ఇలాంటి పనులకు కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆందోళన చెంది, భయాందోళనలకు గురవుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు, ఫరూక్ నగర్ మండల తాసిల్దార్ కు, ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. గతంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అడ్డం కావడంతో వాటిని తొలగించే ప్రయత్నం చేయగా, ప్రస్తుతం డివైడర్లను కూల్చి వేస్తూ చెట్లను నరికి వేస్తున్న కొంతమంది వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసే ప్రయత్నం చేశారని, మరి ఇప్పుడు చెట్లను పూర్తిగా తొలగించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు కాలనీవాసులు తెలిపారు. పెద్ద మనుషులుగా చలామణి అవుతూ వారు చేస్తున్న ఈ చేష్టలకు కాలనీ బ్లూ ప్రింట్ పూర్తిగా మారిపోనున్నదని, అధికారులు కూడా రాజకీయ నాయకుల అండదండలతో కాలనీవాసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని, అభివృద్ధి జరగాలి కానీ ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు, నచ్చినట్టు చేసుకుంటూ పోతే కాలనీ రూపురేఖలలో అనేక వ్యత్యాసాలు ఏర్పడుతాయని , తద్వారా విల్లా యజమానులకు, కాలనీవాసులకు నష్టం జరుగుతోందని, రాజకీయ నాయకుల అండదండలు నేతలపై కాకుండా కాలనీవాసులపై ఉండాలని, అందరికీ మంచి జరిగే విధంగా నేతలు నాయకులు ప్రయత్నించాలని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు చేసుకుంటూ పోతే కాలనీలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, మున్సిపాలిటీకి టాక్స్ లు కడుతున్న కాలనీవాసుల మీదే అధికారుల నిర్లక్ష్యం పనికిరాదని, కొందరు పెద్దమనుషులుగా చలామణి అవుతూ డివైడర్లను కూలగొడుతూ చెట్లను నరికి వేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకుని కాలనీవాసులకు న్యాయం చేయాలని , కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పేరు చెప్పి అధికారులను చెప్పు చేతల్లో పెట్టుకుని కాలనీవాసుల మీద కక్ష సాధింపు చర్యలు చేయడం ఆ పెద్ద మనుషులకు తగదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు కాలనీ వాసులు తెలిపారు.

# మృతుడు బిక్షమయ్యకు నివాళి...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**



మాడ్గుల మే 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కోల్కులపల్లి గ్రామానికి చెందిన మక్తాల బిక్షమయ్య బుధవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి,కోల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ బట్టు అనురాధ గురువారం బిక్షమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వ్యక్తిగతంగా 3 వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మొక్తాల పర్వతాలు,విజయ్,బాలకృష్ణ, మట్ట శ్రీను,పుల్లెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి ని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి: ఆకుల గోవర్ధన్...



గండిపేట్, మే 8 (నిజం చెపుతాం): ఆపరేషన్ సింధూర్ పై విషం కక్కిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి నీ సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని కార్వాన్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే సుజాతను విద్యా కమిషన్ సలహాదారుగా నియమించిన కాంగ్రెస్ సర్కార్ విద్య వ్యవస్థలో ఉంటూ ద్వేషాన్ని నూరిపోస్తున్న వైనం అని తెలిపారు. విద్యా కమిషన్ సలహాదారు పదవి నుంచి వెంటనే తొలగించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని ఆయన ఈ సందర్భంగా ధ్వజమెత్తారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన తాహసిల్దార్ సైదులు గౌడ్



నేరేడుచర్ల, మే 8 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామానికి చెందిన మామిడి మంగమ్మ, రెడ్డిపొంగు మరియమ్మకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సురిగి సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మేడారంగ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా కృష్ణయ్య, తోట శ్రీనివాసరావు, లీలా మానిషా రెడ్డి,మామిడి వెంకన్న, ముక్కంటి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఎస్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఘన ప్రారంభం

**- భారీ రాష్ట్ర నీటిపారుదల %డ% పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి -**



కోదాడ,మే 08 (నిజం చెపుతాం ) కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో గల హైవే ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మల్టీ సూపర్ స్పెషాలిటీ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా భారీ రాష్ట్ర నీటిపారుదల%డ% పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించి. మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్య తరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్. శివ ప్రసాద్ రావురు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావురు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు సంబంధించి క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి విభాగానికి అనుభవజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్వీఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు, కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సింగర్ గా గుండెపంగు రమేష్

**- జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 అవార్డ్స్ కార్యక్రమంలో అవార్డు ప్రధానం**



కోదాడ, మే 08 (నిజం చెపుతాం)హైదరాబాద్ హరిహర కళాభవన్ లో నిర్వహించిన జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్– 2025 ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన కళాకారులను,సంఘ సేవకులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను ప్రధానం చేశారు.ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, గాయకులు, గుండెపంగు రమేష్ కు ఉత్తమ గాయకుడిగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ మాట్లాడుతూ రక్తదాన, నేత్రదాన, ఎయిడ్స్ పై అవగాహన లాంటి పలు సామాజిక అంశాలపై పాడిన పాటలకు గాను, నన్ను ఎంపిక చేసిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ అధ్యాపకులచే పాఠ్యాంశాల బోధన.

**- కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ**



నేరేడుచర్ల, మే 8నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన, ఉత్తమ అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. గురువారం గరిడేపల్లి మండలం పొనుగోడు, వెంకట్రామపురంతో పాటు నేరేడుచర్లలో పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా కళాశాలలో విద్యాబోధన అందిస్తున్నారు. కార్పోరేట్ మోజులో పడి పైసలు ఖర్చు చేసి అప్పులు పాలు కావొద్దని తల్లితండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెన్నెల సునిత, వీరేషు, వీరు పాల్గొన్నారు.

# రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలికి ఘన సన్మానం



హుజూర్ నగర్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్సూర్యాపేట జిల్లా రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన గూడెపు దీప కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బీసీ భవన్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, బొడ్డు గోవింద్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన జనాభా ప్రాతిపదికన నేటికి బీసీలకు సరైన అవకాశాలు రాక అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని అప్పుడే బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. కులగణన చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహా చారి, ఒరుగంటి మధు శెట్టి శ్రీనివాస్, క్రాంతి, గూడెపు బాలు, కర్నే కృష్ణ, పారేపల్లి నరసింహారావు, తంగేళ్లపల్లి చారి, కాల్వ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత సమ్మర్ క్యాంప్

హుజూర్ నగర్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ స్థానిక మండల విద్యాధికారి సైదా నాయక్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించి తరగతులను ఏర్పాటు చేసినారు, ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద క్యాంపు కోఆర్డినేటర్ జనార్ధన్ రెడ్డి స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్ట్రక్టర్ శ్రీమతి అపర్ణ డ్రాయింగ్ మాస్టర్ శ్రీ రాజు క్రాఫ్ట్ ఇన్ సెక్టర్ శ్రీమతి లక్ష్మీ తరగతులను నిర్వహించి ప్రారంభించారు.ఇట్టి కోచింగ్ క్యాంప్ మిగిలిన విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్‌కు సెల్యూట్...

**- శత్రుసేనలపై భారత సైన్యం వీరోచిత పోరాటం**
**- త్రివిధ దళాల ధైర్యసాహసాలతో భారత్ గర్విస్తుంది -**
**- పాకిస్తాన్ కు ఇదే సరైన గుణపాఠం -**
**- వైమానిక దళంలో పని చేసిన అనుభవం నాది -**
**- యుద్ధ విమానాలలో పైలట్ గా విధులు నిర్వర్తించా -**
**- మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి -**



కోదాడ, మే 08 (నిజం చెపుతాం)ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యసామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.భారత ప్రభుత్వం దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్తాన్ లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో శత్రుసేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం మధ్యాహ్నం కోదాడలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియా తో మాట్లాడారు.ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తుందని ఆయన కొనియాడారు భారత వైమానికదళంలో పనిచేసిన అనుభవం తనకుందని అందులో యుద్ధ విమానాల పైలట్ గా యుద్ధ సమయంలో పని చేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆ అనుభవంతో చెబుతున్నా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా ఎంతో చాక చక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్తాన్ కు సరైన గుణపాఠం నేర్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డివ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారిశుద్ధ్య కార్మికులను పరిగణంలోకి తీసుకోవాలి

**- బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి**



గరిడేపల్లి మే 8 (నిజం చెపుతాం) ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పారిశుద్ధ్య కార్మికులను పరిగణలోకి తీసుకొని మొదటి విడతలో వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగు భూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు, అనాధలు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లకు మొదట ప్రాధాన్యత అనిప్రభుత్వం చెప్పినా, పారిశుద్ధ్య కార్మికులకు మొదటి విడతలో ఇండ్లను కేటాయించిన దాఖలాలు ఎక్కడా లేవని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం లేచిన దగ్గర నుండి గ్రామంలో వీధులన్నీ శుభ్రం చేసి ఇంటికి వెళ్లిన వారికి, సరైన ఇల్లు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇల్లు కట్టుకునే స్తోమత లేని పారిశుద్ధ్య కార్మికులకు ఇండ్ల కేటాయింపు పై ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు మొదటి విడతలో ఇళ్ళు మంజూరు చేయాలని ఆయన కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు ఒంటరి మహిళలకు ట్రాన్స్ జెండర్లకు మొదట ప్రాధాన్యత అని ప్రకటనలకే పరిమితం చేసిన ప్రభుత్వం చిత్త శుద్ధితో పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు కేటాయించి ప్రభుత్వం తన మాటను నిలుపుకోవాలని, పారిశుద్ధ్య కార్మికుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు.

# శివపార్వతుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి





**- ఘనంగా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**

**- హర హర మహాదేవ శంభో శంకర...మారుమ్రోగిన పోలేని గూడెం .**

**-దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

చిలుకూరు మే 08:(నిజం చెపుతాం శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. చిలుకూరు మండలంలో పోలేని గూడెం గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు . ప్రతిష్ట మహోత్సవం లో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, చిలుకూరు మండల నాయకులు తాళ్లూరు శ్రీనివాస్, నాయకులు రాఘవేంద్ర, స్థానిక నాయకుడు బెల్లంకొండ ఆంజనేయులు, పోలేని గూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



గరిడేపల్లి మే 8 (నిజం చెపుతాం) భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం రోజు వెలిదండ గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ లో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన గరిడేపల్లి మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెంవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు జరిగిన గానుగ బండ రెవెన్యూ సదస్సులో 69 దరఖాస్తులు వెలిదండలో జరిగిన రెవెన్యూ సదస్సులో 269 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించటం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదస్సులలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ డీఎవో రాజేందర్ రెడ్డి, కవిత, ఏ ఆర్ఐ రాంబాబు, ఎమ్ ఆర్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివిశంకర్రావును అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**-భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి.**



భద్రాచలం మే 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలంలో రెవెన్యూ శాఖ మంత్రి వివిధ ప్రారంభోత్సవకార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు,ని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. హైదరాబాదులోని మేడ్చల్ లో 3,4 తారీకులలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేస్తున్న రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ డివి శంకర్రావు బంగారు పతకం సాధించడం జరిగింది. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రేజరర్ మహంతి వెంకటకృష్ణాజి రజిత పతకం ను సాధించడం జరిగింది. ఈ విషయాన్ని గురువారంపొంగులేటి పర్యటనలో ఉన్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి తెలియపరిచిన సందర్భంలో అసోసియేషన్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి ద్వారావారిని పిలిచి అభినందించి ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డివి శంకర్రావు,కి 73 సంవత్సరాల వయసులో బైపాస్ సర్జరీ అయినా కూడా పట్టుదల కార్యదీక్షతో పవర్ లిఫ్టింగ్ లో మూడు నెలల సమయంలోనే ఓనమాలు తో ప్రారంభించి ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకము , మరియు మూడు నాలుగు తారీకులలో హైదరాబాద్ మేడ్చల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా బంగారు పతకం సాధించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే ఇంతటి విజయానికి కారణమైన, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరియు అసోసియేషన్ సభ్యులైన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి, గూగులోతు శోభ నాయక్ లను కూడా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణను ఉపయోగించుకోండి..

**- గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్న ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**



మే 8 పాలక వీడు నిజం చెబుతాం న్యూస్ పాలకవీడు మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ని ఈనెల 8వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య తెలిపారు ఉచిత శిక్షణలో భాగంగా 6 నుండి 9 తరగతి వరకు చదివే విద్యార్థులకు ఆటలు స్పోకెన్ ఇంగ్లీష్ యోగ మొదలైన విషయాలలో ఉచితంగా శిక్షణ అందజేయనున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ఇద్దరు కోఆర్డినేటర్లని వాలంటీర్లుగా నియమించడం జరిగింది. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 10:00 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది విద్యార్థులకు క్రీడలు మరియు యోగ పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ యొక్క ప్రధాన ఉద్దేశం గా పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి గారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియపరిచారు క్రీడల అనంతరం విద్యార్థులకు ప్రతిరోజు పోషకాహారం తో కూడిన స్నాక్స్ అందించబడును ఇట్టి సదవకాశాన్ని పాలకవీడు మండలంలో ఉన్న ఆరు నుంచి తొమ్మిదవ తరగతి మధ్య చదివే విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య గారు సూచించారు ఈ కార్యక్రమం మే నెల ఎనిమిదో తారీకు నుంచి 23వ తారీకు వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు నందు జరుగుతుంది మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అనాలోచితంగా.. ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు





**-మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది**

**-ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం**

**-మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**

**-బోనకల్ ,పెద్ద బీరెల్లి భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరు**

బోనకల్ : మే 8. నిజం చెపుతా:భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా బోనకల్ మండలం పెద్ద బీరెల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుల లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు.వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ప్రతి ఊర్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు....ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ పున్నం చందర్, గిరిధావర్ మైథిలి, మండల కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు, పెద్ద బీరువల్లి అధ్యక్షులు ఆళ్ళ మోహన్రావు. వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దలు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి అనూహ్య స్పందన



కోదాడ, మే 08 (నిజం చెపుతాం) 08.05.25 నాడు నిర్వహించిన డయల్ యువర్ కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన వచ్చిందని డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు గారు తెలిపారు . నేటి డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి 17 మంది ప్రయాణికుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినవి వారిలో ఎక్కువ శాతం మంది కరోనా ప్రభావం తర్వాత గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేదు.వాటిని పునరుద్దించమని కోరారు. అదేవిధంగా బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, విజ్ఞాన, విహారయాత్ర,పెళ్లిళ్లకు ప్రత్యేక బస్సుల గురించి అడగడం జరిగింది. వాటిపట్ల డిపో మేనేజర్ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. గ్రామీణ బస్సులకు బస్సు సౌకర్యం పట్ల పై అధికారులతో చర్చించి ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది.

# సరిహద్దుల్లో హై టెన్షన్... ఐపీఎల్ మ్యాచ్ మధ్యలోనే నిలిపివేత



భారత్, పాకిస్థాన్ మధ్య దాడులు, ప్రతిదాడుల పర్వం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. ఇవాళ భారత్... పాకిస్థాన్ నగరాలపై నిప్పులు చెరిగిన నేపథ్యంలో, పాకిస్థాన్ జమ్మూ, రాజస్థాన్ ప్రాంతాలపై దాడులకు తెగబడింది. పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. కాగా, సరిహద్దుల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొనడంతో... ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ను మధ్యలోనే నిలిపివేశారు. ఐపీఎల్ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు కావడం ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులకు అద్దం పడుతోంది.మ్యాచ్ ను అధికారులు నిలిపివేసే సమయానికి పంజాబ్ కింగ్స్ 10.1 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.

## మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు10,000 రూపాయలు

**-అందజేయన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకన్ననిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు.**



పాలేరు, మే 08 ( నిజం చెపుతాం న్యూస్) పాలేరు నియోజకవర్గ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన ప్రియతమ నాయకులు పాలేరు నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. అదేవిధంగా శుభకార్యములకు శీనన్న కానుకగా వస్త్రములు అందజేయడం జరుగుతున్నది. మంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేసారు.

నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్

వెన్నుపూసల సీతారాములు.

## తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక.

**-పాల్గొన్న పార్లమెంటు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.**

**-నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య.**

**-టిడిపి నూతన గ్రామ కమిటీల ఎన్నిక.**



బోనకల్ : మే 8. నిజం చెపుతాం: ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే నూతన కమిటీల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని చోప్పకట్లపాలెం, ఆళ్లపాడు గ్రామాలలో గురువారం మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెదేపా ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్యలు పాల్గొన్నారు. చొప్పాకట్లపాలెం గ్రామ అధ్యక్షుడిగా ఎసుపోగు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మండేపూడి గోర్కెలతో పాటు 8మంది సభ్యులతో కమిటీని వేయడం జరిగినది.ఆళ్లపాడు గ్రామ అధ్యక్షుడిగా మరీదు బరకయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరు కోటేశ్వరరావు ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, ప్రతి ఒక్కరు పార్టీ నియమ నిబంధన లతో పనిచేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ఆదేశానుసారం నడుచుకోవాలని అన్నారు. చిరునోముల గ్రామంలో గొల్లపల్లి కృష్ణారావు పద్మాల కుమార్తె వివాహం సందర్భంగా నూతన వధువు కృష్ణవేణిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ మాజీ అధ్యక్షుడు వడ్డెబోయిన విజయ్, మండల నాయకులు మామిళ్ళ నరసింహారావు, గ్రామస్తులు గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, కరివేద పిచ్చయ్య మండే పూడి మోహన్ రావు బొగ్గవరపు రామచంద్రయ్య, మెట్టెల లక్ష్మాద్రి,సాతల్లి వెంకయ్య నంద్యాల వెంకటేశ్వర్లు బోయినపల్లి ప్రభాకర్, ఎస్కే నాసర్ యడవల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన, భాగం

బోనకల్, మే 8.నిజం చెపుతాం:తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో భాగం నాగేశ్వరరావు సతీ సమేతంగా కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్లు తినిపించారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం తనకెంతో సంతోషదాయకంగా ఉందని తెలియజేయడమైనది.



## రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని గణిబోయిన గుంపు గ్రామంలో మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకమైన రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ రిజిస్ట్రేషన్)చేశారు. ఏ ఈ ఓ లక్ష్మణరావు మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలైన భూసార కార్డు, పీఎం కిసాన్ పథకం మరియు ఎన్ ఎఫ్ ఎస్ ఎం తదితర పథకాలు పొందాలంటే రైతులు ఖచ్చితంగా ఈ రైతు రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.మణుగూరు మండల పరిధిలోని రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కానీ లేదా మీసేవ కేంద్రం నందు అయినా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుంచి అశ్వారావుపేట మండలానికి మోటార్ సైకిళ్లపై గంజాయి తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులను గురువారం అశ్వారావుపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్టు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 5 కేజీల గంజాయి, 3 బైకులు, 6 ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

# అడ్డు అదుపు లేని ఇసుక దందా





**-అధికార పార్టీ అండదండలతోనే రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

**-చూపించేది ఒక్కడా తోడేది ఒక్కడా**

**-నది గోదావరిలో భారీ యంత్రాలతో లోడింగ్**

**-మొద్దు నిద్రలో మైనింగ్ శాఖ**

**-ఇసుక సొసైటీ లపై రిజింగ్ కాంట్రాక్టర్ గా పెత్తనం ఏంటి.?**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో 10 నుండి 11 వరకు ఇసుక ర్యాంపులు అధికార పార్టీ అండదండలతో అక్రమంగా ఏజన్సీ ఖనిజ సంపద ఇసుక తరలిస్తున్నారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి అక్రమ తొలకాలను నిలిపివేయాలి.మైదాన ప్రాంతానికి చెందిన అశోక్ రెడ్డికి ఏజన్సీ ప్రాంతంలో ఇసుక సొసైటీ లపై రిజింగ్ కాంట్రాక్టర్ గా పెత్తనం ఏంటి.? దీని వెనుక ఉన్న కర్త, కర్మ, క్రియ ఎవరు తుడుందెబ్బ సుటి ప్రశ్న.??5 వ షెడ్యూల్ భూభాగంలో జరుగుతున్న అన్యాయంపై న్యాయస్థానాల్లో కేసులు వేస్తాం , ప్రజా ఉద్యమం తప్పదు. తుడుందెబ్బ, ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో 15, మే,2025 న మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ముందు ధర్నా, అనంతరం వినతిపత్రం అందజేయడం జరుగుతుంది. ఆల్లెం కోటి, తుడుందెబ్బ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్లెం కోటి మాట్లాడుతూ,.. టీ కొత్తగూడెం గోదావరి పరివాహక ప్రాంతం నుండి అశ్వపురం వరకు వివిధ ఇసుక ర్యాంపులు 10 నుండి 11 వరకు ప్రభుత్వం నుండి మంజూరు జరిగాయి, పట్టా భూముల పేరుతో కొన్ని సొసిటీల పేరుతో కొన్ని పట్టా భూముల పేరుతో 1953 అవతల లేనివి కూడా సృష్టించి అమాయక ప్రజలను అడ్డుపెట్టుకొని బినామీలను సృష్టించి అధికారులను మేనేజ్ చేస్తూ తప్పుడు డాక్యుమెంట్లతో ప్రభుత్వాన్ని నమ్మించి వివిధ శాఖల నుండి పర్మిషన్ లు తీసుకొచ్చి నది గోదావరిలో వ్యవసాయ భూములు కానీ చోట కూడా భూమి యంత్రాలు ఫ్లోక్లైన్ లు పెట్టీ ఓబులపురం గనుల్లగా తవ్వుతూ ఏజన్సీ ప్రాంతం నుండి ఆదివాసీ సంపద దోచుకుపోతున్నారు. వాల్టా చట్టం, 1 ఆఫ్ 70 చట్టం , ఎన్విరాల్మెంట్ చట్టాలను ఉల్లంఘిస్తూ రాత్రి, పగలు తేడా లేకుండా పర్యావరణానికి ముప్పు తెస్తున్నారు. దాని మూలంగా భూగర్భ జలాలు ఇంకిపోతున్నయి అని పేర్కొన్నారు. అలాగే ఆదివాసీ సొసైటీ ల పేరుతో రెజింగ్ కాంట్రాక్టర్ ల పేరుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక మంత్రి పేరు చెప్పుతూ ఆడింది ఆటగా పాడింది పాటగా ఆదివాసీల సొమ్ము ఆదివాసీలకు దక్కకుండా ఆదివాసీలతో తియ్యాల్సిన ఇసుక భారీ యంత్రాలతో తీస్తూ నది గోదావరిలోకి అటవీ గుట్టల్ని ధ్వంసం చేస్తూ ఆ యొక్క మట్టితో రోడ్డు వేస్తూ 1అఫ్ 70 చట్టం, పీసా చట్టం కి తూట్లు పొడుస్తున్నారని ఘాటుగా విమర్శించారు.పేరుకే ఆదివాసీ ఇసుక ర్యాంపులు పెత్తనం మొత్తం అధికార పార్టీ అండదండలతో మైదన ప్రాంత అగ్రవర్ణలదే ఈ యొక్క దందా పినపాక, మణుగూరు, అశ్వపురం మండలాల్లో జోరుగా సాగుతూ వారి యొక్క అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. ఈ యొక్క అక్రమ వ్యాపారంపై తక్షణమే ఐటీడీఏ పీవో, భద్రాచలం, జిల్లా కలెక్టర్, టీ.ఎస్ ఎం.డి.సి , జిల్లా మైనింగ్ అధికారులు, స్థానిక అధికారులు వీటిపై విచారణ చేపట్టి ఏజన్సీ ప్రాంత వనరులు అనగా జల్, జంగిల్, జమీన్ లను కాపాడలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత గిరిజనేతరులకు రిజింగ్ కాంట్రాక్టర్ లకు కేటాయించకుండా స్థానిక ఆదివాసీలకు ఉపాధి, ఉపయోగం కలిగేలా చట్టాలున్న వాటిని అమలు చెయ్యకపోవడం దారుణం అని అన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి వనరుల దోపిడీ అపకపోతే భారీ ఉద్యమం తప్పదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ నుండి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.దబ్బకట్ల సుమన్ ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్, రాష్ట్ర అధ్యక్షులు తాటి మధు తుడుందెబ్బ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత సైన్యం కు మద్దతుగా'ఆపరేషన్ సింధూర్'సంఘీభావ ర్యాలీ.





నారాయణపేట

జిల్లా ప్రతినిధి మే 8 ( నిజం చెపుతాం)పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ గురువారం నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఅర్ భవన్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర గా ర్యాలీ నిర్వహించి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం పాక్ సరిహదుల్లో జరిగిన కాల్పుల్లో అసువులు బాసిన భారత వీర జవాన్లకు మౌనం పాటించి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి. వేణుగోపాల్ లు మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు.దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజు,ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్,మాజీ కౌన్సిలర్ లు వినోద్, సూర్యకాంత్, మారుతీ,కార్తీక్,యువజన కాంగ్రెస్ నాయకులు కుర్వ మనోజ్, మసి పవన్, గడ్డం. వినోద్, బండి ఆనంద్,మాజీద్ పాషా,సిద్ధన్ లక్ష్మణ్, జనార్దన్,హాసనుద్దీన్,సకాలి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు,





**రథోత్సవం లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 8 ( నిజం చెపుతాం ) ఉప్పల్ లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద రథోత్సవం లో ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్ నగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో బిక్కుమాల రమేష్ గుప్త, బిక్కుమాల అశోక్ గుప్త, బిక్కుమాల సుధాకర్ గుప్త, బిక్కుమాల దయానంద్ గుప్త, బిక్కుమాల రవి గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్తా, బిక్కుమాల జగన్ గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్త , పాలడుగు సంతోష్, దాల్చా రాకేష్, రేణిగుంట కిరణ్, హరి గుప్త, నరేష్ గుప్త, ఉప్పు శంకర్ గుప్తా, శ్రావణ గుప్త, శ్రీకాంత్ గుప్త, మహేష్ గుప్త, మరియు ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఉప్పల్ తొలి శాసనసభ్యులు బండారి రాజి రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 8 ( నిజం చెపుతాం )ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ బండారి రాజిరెడ్డి అకాల మరణం ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు అని, అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న మనిషి అని ,రాజకీయ నాయకులకు నైతిక విలువలతో కూడి ఉన్న స్వభావం ఉండాలని నిస్వార్థంతో ప్రజలకు సేవ చేయాలని చెప్పే ఆ నాయకుడు ఇక లేరు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి , కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి చేర్యాల శ్రీనివాస్, బంటి గౌడ్ మొదలగువారు నివాళులర్పించారు.

# లితెలంగాణ ఆటో రథయాత్ర కు ఆటో డ్రైవర్స్ స్వాగతం..జేరుపోతుల కుమార్

జనగామ జిల్లా మే 8 (నిజం చెపుతాం):తెలంగాణ ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా అధ్యక్షులు జేరుపోతుల కుమార్ అధ్యక్షతన ఆటో రథయాత్రకు జిల్లా ఆటో డ్రైవర్స్ స్వాగతం పలికి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆటోల ద్వారా జనగామ చౌరస్తాకు చేరుకున్న తదుపరి,తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కరపత్రాలను విడుదల చేసి,మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తు ఏప్రిల్ 25న మెదక్ జిల్లా నర్సాపూర్ లో మొదలైన తెలంగాణ ఆటో రథయాత్ర జనగామ జిల్లాకు చేరుకుంది.మహాలక్ష్మి పథకం వల్ల ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 25, లక్షలు ఇవ్వాలి.డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇవ్వాలి.1000 కోట్లతొ కార్పొరేషన్ ఏర్పాటు ఏర్పాటు చేయాలి సాధారణ మరణం చెందిన ఆటో డ్రైవర్లకు5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి .ఆటోలకు ఇన్సూరెన్స్ ₹ 8000/ కు బదులుగా ₹ 1000/ కుదించాలి ఓలా. ఉబర్ .రాపిడ్ లను నిషేధించి ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలి తెలంగాణ రాష్ట్రంలో రైల్వే స్టేషన్ లలో బస్టాండులలోఫ్రీ పార్కింగ్ ప్రభుత్వమే అధికారికంగా ఏర్పాటు చేయాలి ఆటోలకు స్టేట్ పర్మిషన్ ఇవ్వాలి



హైదరాబాదులో ఆటో మీటర్లకు రేట్లు పెంచాలి .ఇండ్లు లేని నిరుపేద ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేనిపక్షంలో ఈనెల 27వ తేదీన హైదరాబాదులో ఆటో ఆకలి కేకలు మహాసభ నిర్వహించి ఆటో డ్రైవర్ల సత్తా చూపిస్తామని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలోపట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద ప్రశాంత్ ఉపాధ్యక్షులు ఎండి అంజాద్ పాషా జనగామ మండల అధ్యక్షులు నామాల నర్సింహగౌడ్ ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ ఉపాధ్యక్షులు ఆత్మకూరి కిషన్ లింగాల గణపురం మండల అధ్యక్షులు నల్ల. మల్లయ్య జన్నె మహేష్ బిదానీ. మల్లేష్ కొల్లూరు భాస్కర్ దామెర భాస్కర్ మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి రాజకీయ జీవితం





**- ఉప్పల్ నియోజకవర్గం మొదటి శాసనసభ్యులు బండారి రాజారెడ్డి,**
**- ఆయన మరణంతో ఉప్పల్ నియోజకవర్గంలో విషాదఛాయలు,**
**- ఆయన మరణం పేద వర్గాలకు తీరని లోటు, పేద ప్రజల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశాడు,**
**- ఉప్పల్లో డిగ్రీ ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ఆయన కృషి అభినందనీయం**

,మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 8 ( నిజం చెబుతాం ) ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బండారి రాజిరెడ్డి గురువారం మరణించిన విషయం తెలిసిందే. 1947 లో ఉప్పల్ పరిధి లోని మల్లాపూర్లో ఆయన జన్మించారు. మల్లాపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లో 9వ తరగతి వరకు విద్యాభ్యాసము . కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జీవితాంతం అందులోనే ఉన్నారు. కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్,2012 లో టీటీడీ బోర్డు మెంబర్ గా పనిచేశారు. కైలాసగిరి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కు చైర్మన్ గా పనిచేశారు, 2009లో ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన తెరాస పార్టీ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డిపై 28,183ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ సందర్భంగా సిపిఐ ఏఐటియుసి ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పదిహేను రోజులుగా పోరాటం చేస్తే అప్పటి శాసనసభ్యులుగా ఉన్న బండారి రాజారెడ్డి మా పోరాటానికి స్పందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వద్దకు మమ్మల్ని తీసుకెళ్లి కళాశాల ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందించారని అన్నారు,

# జమ్మూపై పాక్ డ్రోన్లు, క్షిపణుల దాడి యత్నం

జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లలోని సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు యత్నించినట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. శత్రువుల నుంచి ముప్పును పసిగట్టిన వెంటనే, భారత సైన్యం నిర్దేశిత కార్యాచరణ నిబంధనలకు అనుగుణంగా ప్రతిస్పందించిందని, కైనెటిక్ (భౌతిక) మరియు నాన్-కైనెటిక్ (అభౌతిక) సామర్థ్యాలను ఉపయోగించి ఈ ముప్పులను తక్షణమే నిర్వీర్యం చేసినట్లు అధికారులు వివరించారు.భద్రతా దళాల సత్వర ప్రతిచర్య వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని, సైనిక ఆస్తులకు కూడా ఎటువంటి నష్టం కలగలేదని రక్షణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి భారతదేశం ఎల్లప్పుడూ పూర్తిగా సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. సరిహద్దుల్లో ఎలాంటి దుందుడుకు చర్యలనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని రక్షణ వర్గాలు వ్యాఖ్యానించాయి.అంతర్జాతీయ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు, అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు రక్షణ శాఖ తన ప్రకటన ద్వారా తెలియజేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది.

# ఇక మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదు

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్,మే8,(నిజం చెపుతాం)ఇక మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదనీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఖమ్మం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేదలకు ఉచిత వైద్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం ఇకపై హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల కోసం ఇద్దరు మంత్రులు ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదలు, ప్రజల కోసం పనిచేస్తుందని, పాలకుల కోసం, దొరల కోసం పనిచేసేది కాదని ఆయన తేల్చి చెప్పారు.రాష్ట్రంలో ప్రస్తుతం 9,065 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, తమ ప్రభుత్వం 8 కొత్త కళాశాలలు, వాటి భవనాలను మంజూరు చేసిందని భట్టి విక్రమార్క తెలిపారు. వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. 2014 నుంచి పదేళ్ల పాటు తెలంగాణ కోసమే పట్టించుకున్నామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య విద్య కోసం కేవలం 5,950 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి 11,482 కోట్లు ఖర్చు చేసిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. వరంగల్‌లో అడ్డగోలుగా మాట్లాడిన కేసీఆర్‌కు ఈ లెక్కలు తెలియాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికి వదిలేసిందని, ఆరోగ్యశ్రీని కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు పేదలను గాలికి వదిలేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తోందని ఆయన చెప్పారు. వైద్యంతో పాటు విద్యకు కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ తాము 58 అంతర్జాతీయ స్థాయి పాఠశాలలకు శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. పేదలకు 22,500 కోట్ల రూపాయలతో 4 లక్షలకు పైగా ఇళ్లను అందిస్తున్నామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.22 వేల కోట్ల రూపాయల రుణ మాఫీని ఒక్కసారే చేశామని, సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేస్తే రాజీవ్ కెనాల్ ద్వారా 100 కోట్లు కేటాయించి నీళ్లందించామని ఆయన చెప్పారు. విలాసవంతమైన జీవితం గడుపుతున్న రాజకీయ పార్టీలు బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, రూపాయి రూపాయి పోగేసి ప్రజల కోసం ఖర్చు పెడుతున్నామని ఆయన అన్నారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో కమిటీ వేశామని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీఆర్ఎస్ వక్రీకరించిందని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి కూడా పన్ను వేయకుండా అభివృద్ధి చేస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ మాదిరిగా భయపెట్టి పాలన చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, కుంగిపోయే కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల కోసం వ్యయం చేయలేదని ఆయన అన్నారు. లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టుగా చేసేది తమ ప్రభుత్వం కాదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను విస్మరించిందని విమర్శించారు. ఆర్థిక మంత్రి తల తాకట్టు పెట్టి విద్యా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కొన్ని మెడికల్ కళాశాలలను వదిలేసి పోయిందని, మెడికల్ కళాశాలలకు వెయ్యి కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మెడికల్ శాఖను గాడిలో పెడుతోందని ఆయన అన్నారు. విద్యా, వైద్యానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఖమ్మంలో మెడికల్ కళాశాల అద్భుతంగా నిర్మాణం జరగబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# .ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా' ఉద్దేశం

సుపరిపాలన కోసం రాజ్యాంగాన్ని అనేకసార్లు సవరించుకున్నట్లే, నగరాభివృద్ధికి గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని గుర్తుచేశారు.1908లో హైదరాబాద్‌ను ముంచెత్తిన వరదలు నాటి నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయని, దీంతో గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను వినియోగించుకుని మూసీపై డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారని తెలిపారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతం కాదని, అది 'ఒరిజనల్ సిటీ' అని భావించి అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.హైడ్రా అంటే ఇళ్లు కూల్చే విభాగమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి ఇది ప్రభుత్వ, ప్రజా ఆస్తులను కాపాడే వ్యవస్థ అని స్పష్టం చేశారు. చిన్నపాటి వర్షానికే నగరంలోని కాలనీలు నీట మునుగుతున్నాయని, పేదల కాలనీలకు వెళ్లే మార్గాలను కొందరు పెద్దలు ఆక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీ రోడ్లను హైడ్రా పరిరక్షిస్తుందని తెలిపారు. వర్షాలకు రోడ్లపై కూలిన చెట్లను సైతం హైడ్రా సిబ్బంది నిమిషాల్లో తొలగిస్తున్నారని గుర్తుచేశారు.కొందరు లేక్‌వ్యూ పేరుతో చెరువుల సమీపంలో ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకుని, వ్యర్థాలను, మురుగునీటిని నేరుగా చెరువుల్లోకి వదులుతున్నారని, ఇలాంటి అక్రమార్కులకే హైడ్రా అంటే భయమని అన్నారు. వరదనీరు ప్రవహించాల్సిన నాలాలపై అక్రమంగా ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లు నిర్మించారని, మూసీ పక్కన నివసించే వారి కష్టాలు ఆక్రమణలకు పాల్పడే నేతలకు తెలియవని చురకలంటించారు.మూసీ నదిని ప్రక్షాళన చేసి, నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నదే తమ సంకల్పమని సీఎం పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. "గంగా, యమునా నదులను ప్రక్షాళన చేస్తే తప్పులేదు గానీ, మేం మూసీని బాగుచేస్తామంటే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప, తెలంగాణ ప్రజలు తమ నగరాన్ని బాగుచేసుకుంటే తప్పా?" అని ప్రశ్నించారు.

# జగన్ అసలు క్రిస్టియనే కాదు: కేఏ పాల్

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం ప్రెస్ క్లబ్‌లో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలువురు రాజకీయ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ అసలు క్రిస్టియనే కాదని, ఆయన శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుడని, చిన్నజీయర్ స్వామికి శిష్యుడని వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ వివాదాన్ని సృష్టించి హిందూ, క్రైస్తవుల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని ఆరోపించారు. జగన్ ఎన్నడూ తనను కలవలేదని, చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకోవడం వల్లే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారని ఆయన విమర్శించారు.రాయలసీమ నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులైనా ఆ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని పాల్ విమర్శించారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ సీమకు ఏం చేశారని ఆయన నిలదీశారు. ఆర్డీటీ సంస్థ సత్యసాయిబాబా కంటే ఎక్కువగా ప్రజలకు సేవలందించిందని కొందరు అంటున్నారని చెప్పారు. అలాంటి సంస్థకు ఎన్నికల పేరుతో ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్‌ను నిలిపివేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి నేతలే దీనిని అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్రంలో రెండో కీలక వ్యక్తితో మాట్లాడానని, ఆర్డీటీకి న్యాయం జరగకపోతే ప్రపంచాన్ని దించుతానని హెచ్చరించారు. ఇదే తన డెడ్‌లైన్ అని స్పష్టం చేశారు.ఎన్నికల ముందు 30 వేల మంది అదృశ్యమైన అమ్మాయిల గురించి మాట్లాడిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఆ విషయాన్ని మరిచిపోయారని, ఒకప్పుడు మోదీని విమర్శించి ఇప్పుడు ఆయనే గొప్ప ప్రధాని అంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సైతం గతంలో మోదీని దుమ్మెత్తిపోసి, ఇప్పుడు విశ్వగురు అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారని విమర్శించారు. లోకేశ్ అయితే మోదీని వంద మిసైళ్లతో పోల్చారని, కానీ ఆ మిసైల్ హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య చిచ్చుపెట్టే 'పడిపోయే మిసైల్' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్, రేవంత్ రెడ్డి, జగన్, కేసీఆర్, కేటీఆర్ వంటి నేతలంతా మోదీకి తొత్తులుగా మారిపోయారని పాల్ ఆరోపించారు. వారెవరూ మోదీని ధైర్యంగా ఎదుర్కోలేరని, ఆ దమ్మున్నది కేవలం తనకు మాత్రమేనని అన్నారు. ఏపీ, తెలంగాణల్లో చెరో వంద సీట్లలో తన పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రి అవుతానని, లేదా 42 ఎంపీ సీట్లిస్తే ప్రధానమంత్రి అయి దేశాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణకు అప్పు పుట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి వాపోతున్నారని, ఆయన ఏడుపు చూస్తుంటే జాలి వేస్తోందని పాల్ వ్యాఖ్యానించారు. 1989లో తాను అమెరికా వెళ్లినప్పుడు భారత్, చైనా జీడీపీ సమానంగా ఉండేదని, కానీ ఇప్పుడు చైనా మనకంటే ఏడు రెట్లు అభివృద్ధి చెంది వంద దేశాలకు అప్పులిస్తుంటే, భారత్ మాత్రం వంద దేశాల వద్ద అప్పులు తీసుకునే దుస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల అప్పులు తీర్చాలన్నా, హైదరాబాద్ వంటి నగరాలను తెలుగు రాష్ట్రాల్లో నిర్మించాలన్నా, యువతకు ఉద్యోగాలివ్వాలన్నా కేఏ పాల్ అధికారంలోకి రావాలని, 'పాల్ అన్న రావాలి.. పాలన మారాలి' అని ఆయన నినదించారు.